


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

ఆదివారం 11-1-2026 పేజీలు : 15

## జిరాంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

**18న ఖమ్మం సిపిఐ శతాబ్ది ముగింపు సభను జయప్రదం చేయాలి**

**సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 10, (ప్రజాజ్యోతి): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన జిరాంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఐ మాజీ ఎమ్మెల్యే, మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శనివారం పెద్దపల్లిలో నిర్వహించిన సభలో ఆయన ఈ మేరకు మాట్లాడారు.సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం నేతృత్వంలో పెద్దపల్లి కేంద్రంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్ నుంచి వందలాది మంది కార్యకర్తలు ఎర్రజెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిరి ఫంక్షన్ హాల్‌లో జరిగిన సభలో పట్టణం అంతా ఎరుపెక్కింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా చాడ వెంకటరెడ్డితో పాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపై 100 సంవత్సరాలు మిగతా 7లో...

### గ్లోబల్ ఇన్నోవేషన్ రాజధానిగా

# తెలంగాణ ఆవిర్భవించనుంది

**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**



మంథని, జనవరి 10 (ప్రజాజ్యోతి): గ్లోబల్ ఇన్నోవేషన్ రాజధానిగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించనుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శనివారంహైదరాబాద్ బిట్స్ పిలాని జరిగిన బిట్స్ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ గ్లోబల్ మీట్ 2026లో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ ఏఐ, పరిశోధన- ఆధారిత ఆవిష్కరణ, నైతిక సాంకేతికతతో ప్రపంచ ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తోందని అన్నారు. టిజి డిఈఎక్స్ (భారతదేశంలో మొట్టమొదటి ఏఐ-ఆధారిత డేటా మార్పిడి), ప్రతిపాదిత ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ విశ్వవిద్యాలయం వంటి చొరవలను శ్రీధర్ బాబు హైలైట్ చేశారు. గ్రామీణ రంగాలకు ప్రయోజనం చేకూర్చే బాధ్యతాయుతమైన ఏఐ, బలమైన ఆర్అండ్ డి డేటా గోప్యత, సమగ్ర సాంకేతిక పరిష్కారాల కోసం పిలుపునిచ్చారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగస్వామిగా ఉండటానికి బిట్స్ పిలానీ పూర్వ విద్యార్థులను ఆహ్వానిస్తూ, ఆవిష్కరణ జాతీయ అభివృద్ధికి, ఆత్మనిర్భర్ భారత్‌కు సేవ చేయాలని ఆయన అన్నారు.



### ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారు

# అప్రమత్తంగా ఉండాలి

**సీసీటీవీ కెమెరాల పనితీరును తప్పనిసరిగా పరిశీలించాలి**

**- ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

మిగతా 8లో...

# నామాపూర్ సర్పంచ్, ఉప సర్పంచ్, సీసీ సభ్యులకు ఘన సన్మానం



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలో గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న సర్పంచ్ మాదాసు అనిల్, ఉప సర్పంచ్ తాడేపు కొమురయ్య, సీసీ శోభన్ బాబు లను వివో ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివో అధ్యక్షరాలు తాడేపు సుశాంత్, తలారి లక్ష్మ, కర్ణ సోని, వివో కోశాధికారి ఎస్కే రిజ్వానా, సడిమెల మమత, మంగలి లిఖిత, ఏలు కొండం భారతి, షహనాజ్ బేగం, జింక వరలక్ష్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని, ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తున్న సర్పంచ్, ఉప సర్పంచ్ ల సేవలు అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని పేర్కొన్నారు.

# రెండేళ్లలో అభివృద్ధి శూన్యం ఢిల్లీ వేదికగా ప్రత్యక్ష యుద్ధం

**కార్పొరేషన్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలి -బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ రెడ్డి**

**గోదావరిఖని , జనవరి 10(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల పాలనలో రామగుండం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆరోపించారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి అంటే కేవలం కూల్చివేతలే కాదని ఈ ప్రాంతంలోని యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడం అన్నారు. రెండేళ్లలో ఒక్క ఉద్యమం కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. పట్టణంలోని కూల్చివేతలపై రామగుండం కార్పొరేషన్ కమిషనర్ కూడా కనీసం స్పందించడం లేదని,ఈ ప్రాంత అభివృద్ధి పై సరియైన ప్రణాళికలు కూడా లేవని ఆక్షపించారు. రామగుండం ఎమ్మెల్యే అక్రమ సంపాదనకు అడ్డు అదుపు లేకుండా పోయిందని,సమస్యలపై ప్రశ్నించిన వారిని బెదిరింపులకు గురి చేస్తున్నారని,అవసరమైతే అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే అక్రమ సంపాదన రూ.100 కోట్లకు పైగా దాటిందని,బూడిద విషయంలో టెండర్లు పడుకున్న కాంట్రాక్టర్లు కూడా తరలించుకునే అవకాశం కూడా లేకుండా పోయిందన్నారు. బిఆర్ ఎస్ హయాంలో ఐ టి టవర్స్ కోసం నిధులు మంజూరు అయినప్పటికీ ఆ ఊసే లేదన్నారు. ఎమ్మెల్యే చేస్తున్నదౌర్జన్యకాండకుపోలీసులువంతపాడుతున్నారని,పోలీసులు ఎమ్మెల్యే సతీమణికి ప్రోటోకాల్ పాటించడం,ప్రొటెక్షన్




కల్పించడంలో ఆంతర్యమేమిటని హరీష్ రెడ్డి ప్రశ్నించారు. కార్మికుల వేతనాలకే డబ్బులు లేవంటే సింగరేణి యాజమాన్యం దుర్వినియోగం చేయడం ఎంతవరకు సమంజసంమని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఈ ప్రాంత ప్రజలు మేలుకోవాలని,బతుకులు మారాలంటే బయటికి రావాలని,త్వరలో జరుగనున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. విలేకరుల ఈ సమావేశంలోనాయకులుఅనుములకళావతి,చంద్రమౌళి,తస్నిమా భాను,బక్కి కిషన్,జాహిద్ పాషా,బొబ్బిలి సతీష్,రొడ్డ సంపత్,స్వాతి,ఐత శివకుమార్ పాల్గొన్నారు.

# సోమనాథ్ స్వాభిమాన పర్వ్‌లో భాగంగా ఓంకార జపం, విశేష పూజలు



**సుల్తానాబాద్, జనవరి 10 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమనాథ్ స్వాభిమాన పర్వ్ కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో గుడిమిట్టపల్లి శివాలయంలో ఓంకార జపం, విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. 1026వ సంవత్సరంలో మహమ్మద్ గజని సోమనాథ్ ఆలయంపై పలుమార్లు దాడులు చేసి ఆలయాన్ని ధ్వంసం చేయడంతో పాటు అమూల్యమైన సంపదను దోచుకెళ్లిన విషయం చరిత్రలో నిలిచిపోయిందని ఈ సందర్భంగా వక్తలు గుర్తు చేశారు. అనంతరం 1951వ సంవత్సరంలో సోమనాథ్ ఆలయం పునరనిర్మాణం జరగగా, ఈ సంవత్సరం ఆ పునరుద్ధరణకు 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో సహస్ర సంకల్ప యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి ఓంకార జపం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమనాథ్ ఆలయం భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక స్వాభిమానానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్, ఉపసర్పంచ్ పొన్నం మణికాంత్, యువమోర్చ మండల అధ్యక్షులు కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మహిళా మోర్చా మండల అధ్యక్షరాలు మల్కా భాగ్యలక్ష్మ, శేఖర్ మాస్టర్, ఎల్లయ్య తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# డివైడర్ను ఢీకొట్టిన కారు

**గొల్లపల్లి శాతవాహన కాలనీ వద్ద**

**ఎల్లారెడ్డిపేట జనవరి 10 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని



రాచర్ల గొల్లపెల్లి కామారెడ్డి కరీంనగర్ హైవే పైన శాతవాహన కాలనీ వద్ద స్విఫ్ట్ డిజైర్ టీఎస్ 02 (ఎఫ్ఓపి 7746 )గల కారు డివైడర్ను ఢీ కొట్టి డివైడర్ మధ్యలో ఆగింది ప్రయాణికులు క్షమము అక్కడి ప్రాంతవాసులు బాటసారి లు ఊపిరి పీల్చుకున్నారు.

# ఇల్లందకుంట లో సీఎం కప్ టార్చ్ ర్యాలీ



**జమ్మికుంట, జనవరి10 ( ప్రజాజ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 2వ సీఎం కప్ టోర్నమెంట్ సన్నాహక కార్యక్రమంలో భాగంగా ఇల్లందకుంట లో టార్చ్ ర్యాలీ నిర్వహించారు. కరీంనగర్ జిల్లా క్రీడల అధికారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో తహశీల్దార్ రాజమల్లు టర్చ్ వెలిగించి ర్యాలీ ప్రారంభించారు. గ్రామాల్లో క్రీడాకారులను వెలికి తీయడం కోసం సీఎం కప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు, యువత పాల్గొనాలని, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని సీఎం కప్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈనెల 17నుండి ఫిబ్రవరి26 వరకు గ్రామాల నుండి రాష్ట్రం వరకు పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్,ఎస్ జి ఎఫ్ సెక్రటరీ సత్యనారాయణ, ఎస్సై క్రాంతి కుమార్ ఎంఈఓ రాములు నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# బోర్ వేల్ వేయించిన మంత్రి - అడ్లూరి

**ధర్మారం,జనవరి 10(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలోని బోయపల్లె వద్ద గల మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ కు తాగు నీటి సరఫరా కోసం రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో నూతన బోర్ వెల్ ను వేయించారు. శనివారం మంత్రి అడ్లూరి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ భూక్య సంగీత ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామ నాయకులు శనివారం కొబ్బరికాయలు కొట్టి నూతన బోర్ వెల్ ను ప్రారంభించారు. త్రాగునీటి కోసం బోర్ వెల్ మంజూరు చేయించిన మంత్రి అడ్లూరీ కి గ్రామ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సామల నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంపెల్లి పోచయ్య, మాజీ సర్పంచ్ తాళ్ళ మల్లేశం గౌడ్, సీనియర్ నాయకులు నెరువట్ల మల్లయ్య,మేకల కుమార్,వార్డు సభ్యులు,ఫీల్డ్ అసిస్టెంట్ భూక్య ఆంజనేయులు,నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.



## నూతన జీఎంకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ జీఎం

రామగిరి, జనవరి 10 (ప్రజాజ్యోతి) :నూతనంగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ గా పదవి బాధ్యతలను స్వీకరించిన ఎస్.మధుసూదన్ నీ శనివారం మాజీ రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్జీ3 ఏరియాలోని పలు బొగ్గు ఉత్పత్తి, విస్తరణ ప్రాజెక్టులపై పరస్పరం చర్చించారు.



## అక్షర లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు





రామడుగు,జనవరి 10(ప్రజా జ్యోతి): సంక్రాంతి పండుగలు పురస్కరించుకొని రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలోని అక్షర హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు అంబురాన్ని అంటాయి. చిన్నారుల ఆటపాటలతో, సంస్కృతిక కార్యక్రమాలతో తల్లిదండ్రులను,ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మినుకుల మునీందర్ సంక్రాంతి,భోగి,కనుమ పండుగల ప్రాముఖ్యతను,అట్టి పండగలను ఎందుకు జరుపుకుంటారో విద్యార్థులకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ లకు సన్మానం

కొనరావుపేట: జనవరి.10(ప్రజా జ్యోతి): స్థానిక ఎన్నికల్లో విజయం సాధించి నూతన సర్పంచ్ , ఉప సర్పంచ్లుగా ఎన్నికైన వట్టిమల్ల సర్పంచ్ గుండ వెంకటేష్, ఉప సర్పంచ్ గంగారం సంపత్, వార్డు సభ్యు జెట్టి హన్మండ్లు,గొల్లపల్లి సర్పంచ్ మాడుగుల ఆమని-శ్రీకాంత్,ఉప సర్పంచ్ బండ గణేష్,వార్డు సభ్యులు వంకాయల పోషయ్య, లకు వట్టిమల్ల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ ఆలయం ప్రాంగణంలో శనివారం ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో విజయం సాధించి నూతన పాలకవర్గంగా ఏర్పడిన అందరికి ముదిరాజ్ సంఘం తరుపున హార్దిక శుభాకాంక్షలు తెలిపారు పెద్దమ్మ తల్లి దీవెనలతో ఈ వచ్చే 5 ఏండ్లలో మన రెండు గ్రామాలను అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు వంకాయల చిన్న శంకర్, క్యాషియర్ రొడ్డవేణి నరేష్,వార్డు సభ్యులు జెట్టి హన్మండ్లు,వంకాయల పోషయ్య,లు ఉన్నారు.



## వికసిత్ భారత్ చట్టంపై దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

**బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి**



సుల్తానాబాద్, జనవరి 10: (ప్రజా జ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో పార్లమెంటు ఉభయ సభలు ఆమోదించిన 'వికసిత్ భారత్--రోజ్‌గార్ ఔర్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్): విబీజీఆర్ఏఎం చట్టం--2025' గ్రామీణాభివృద్ధికి దిశానిర్దేశం చేసే విప్లవాత్మక చట్టమని బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఈ చట్టంపై ప్రతిపక్షాలు కావాలని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని ఆయన విమర్శించారు.సుల్తానాబాద్ పట్టణంలోని ఎస్.ఆర్. గార్డెన్‌లో శనివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వికసిత భారత్ నిర్మాణంలో భాగంగా వికసిత గ్రామాల లక్ష్యంతో రూపొందించిన ఈ చట్టం ద్వారా గ్రామీణ కుటుంబాలకు సంపద, ఉపాధి, ఆత్మగౌరవం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈ చట్టంలోని వాస్తవాలను ప్రజలకు చేరవేయడం ప్రతి బీజేపీ కార్యకర్త బాధ్యత అని తెలిపారు.ఇప్పటివరకు ఎంజీఎన్‌రేగా కింద 100 రోజుల ఉపాధి ఉండగా, ఈ కొత్త చట్టం ద్వారా 125 రోజుల ఉపాధికి హామీ ఇవ్వడం చారిత్రాత్మక నిర్ణయం అని ఆయన అన్నారు. నిర్ణీత సమయంలో పని కల్పించకపోతే నిరుద్యోగ భత్యం, వేతనాలు ఆలస్యమైతే అదనపు పరిహారం చెల్లించే నిబంధనలను మరింత బలోపేతం చేసినట్లు వివరించారు.పథకాలను కేంద్రం నుంచే అమలు చేస్తారన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని ఖండించారు. గ్రామ పంచాయతీలు, గ్రామసభలే తమ గ్రామాభివృద్ధి ప్రణాళికలను రూపొందిస్తాయని తెలిపారు. కుటుంబాల నమోదు, ఉపాధి హామీ కార్డుల జారీ, పనుల ఎంపిక, అమలు వంటి కీలక బాధ్యతలను గ్రామ పంచాయతీలకే అప్పగించినట్లు వెల్లడించారు. ఈ చట్టం కింద కనీసం 50 శాతం పనులను గ్రామ పంచాయతీల ద్వారానే అమలు చేయనున్నట్లు తెలిపారు. నీటి సంరక్షణ, మౌలిక సదుపాయాల కల్పన, జీవనోపాధి ఆధారిత పనులు, విపత్తు నిర్వహణ వంటి విభాగాల్లో అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. చెరువులు, చెక్‌డ్యామ్‌లు, రోడ్లు, పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్‌వాడీలు, షెడ్లు, కాలువల నిర్మాణంతో పాటు స్వయం సహాయక సంఘాల మహిళల ఆదాయం పెంచే కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.వ్యవసాయ అవసరాలను దృష్టిలో ఉంచుకొని విత్తనాలు, నాట్లు, పంటకోత కాలంలో 60 రోజుల పాటు పథక పనులను నిలిపివేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల వ్యవసాయ కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం ఉండదని ఆయన పేర్కొన్నారు.గ్రామ రోజ్‌గార్ సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ల నిర్వహణ వ్యయాన్ని 6 శాతం నుంచి 9 శాతానికి పెంచడం ద్వారా పనుల నాణ్యత మెరుగుపడుతుందని అన్నారు. ప్రతి పనికి సోషల్ ఆడిట్ తప్పనిసరి చేయడం, బయోమెట్రిక్ హాజరు, జీఐఎస్ ఆధారిత ధృవీకరణ, మొబైల్ యాప్‌లు, డ్యాష్‌బోర్డుల వినియోగంతో పారదర్శకత మరింత పెరుగుతుందని వివరించారు. ఈ చట్టాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లి ప్రజలకు సరైన సమాచారాన్ని చేరవేయాలని నాయకులు, కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సుల్తానాబాద్ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్. మిట్టపల్లి ప్రవీణ్ , కొమ్ము తిరుపతి, మాజీ ఎంపీపీ కూనరావు రేణుకాదేవి, కొల్లూరి సంతోష్, రాజేందర్ రెడ్డి, దిలీప్, కందునూరి కుమార్, మల్గా భాగ్యలక్ష్మి, శేఖర్ మాస్టర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ ఇన్నోవేషన్ రాజధానిగా తెలంగాణ ఆవిర్భవించనుంది

**- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**






మంథని, జనవరి 10 (ప్రజాజ్యోతి): గ్లోబల్ ఇన్నోవేషన్ రాజధానిగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించనుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శనివారంహైదరాబాద్ బిట్స్ పిలాని జరిగిన బిట్స్ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ గ్లోబల్ మీట్ 2026లో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ ఏఐ, పరిశోధన- ఆధారిత ఆవిష్కరణ, నైతిక సాంకేతికతతో ప్రపంచ ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తోందని అన్నారు. టిజి డిఈఎక్స్ (భారతదేశంలో మొట్టమొదటి ఏఐ-ఆధారిత డేటా మార్పిడి), ప్రతిపాదిత ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ విశ్వవిద్యాలయం వంటి చొరవలను శ్రీధర్ బాబు హైలైట్ చేశారు. గ్రామీణ రంగాలకు ప్రయోజనం చేకూర్చే బాధ్యతాయుతమైన ఏఐ, బలమైన ఆర్అండ్ డి డేటా గోప్యత, సమగ్ర సాంకేతిక పరిష్కారాల కోసం పిలుపునిచ్చారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగస్వామిగా ఉండటానికి బిట్స్ పిలానీ పూర్వ విద్యార్థులను ఆహ్వానిస్తూ, ఆవిష్కరణ జాతీయ అభివృద్ధికి, ఆత్మనిర్భర్ భారత్‌కు సేవ చేయాలని ఆయన అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్టు అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ ను ఘన సన్మానం



ముస్తాబాద్, జనవరి 10( ప్రజా జ్యోతి ): ముస్తాబాద్ మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్టుల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్టు అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించి, ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్టుల సంఘం అధ్యక్షులు చింతోజు నారాయణ, ఉపాధ్యక్షులు బండి శ్రీను, క్యాషియర్ తాళ్ల విజయ్ తో పాటు సంఘ సభ్యులు పాల్గొని శ్రీనివాస్ ను శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్టుల సమస్యలు, సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సన్మాన కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు.

# సీఎం కప్ యోగా పోటీలు కరీంనగర్లో నిర్వహించాలి

**కరీంనగర్ టౌన్ జనవరి 10( ప్రజా జ్యోతి ):** చీఫ్ మినిస్టర్స్ రాష్ట్రస్థాయి యోగా పోటీలు కరీంనగర్లో నిర్వహించాలని తెలంగాణ యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హైదరాబాదులో శనివారం జరిగింది సీఎం కప్ సన్నాహక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలో భాగంగా జిల్లాలో విశేష ఆదరణ యోగా పోటీలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా తొలిసారిగా నియోజకవర్గ స్థాయిలో పోటీలు నిర్వహిస్తుండడంతో కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలో ఉన్నాయని, అదేవిధంగా స్పోర్ట్స్ స్కూలు అకాడమీ క్రీడాకారులు చదువుతున్న జిల్లా కేంద్రంలో, సొంత జిల్లాలో ప్రాతినిధ్యమై స్పష్టత నివ్వాలన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ



యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర క్రీడల మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ అథరిటీ చైర్మన్ శివసేనారెడ్డి స్పోర్ట్స్ అథరిటీ మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవిలను సన్మానించారు

# ఆలయఅభివృద్ధిపైశ్వేత పత్రం విడుదల చేయాలి

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి 10 (ప్రజాజ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని రాజన్న సిరిసిల్ల బీజేపీ పార్టీ అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి కోరారు.పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహింరు.ఆలయ అభివృద్ధి ఏమేరకు జరిగిందో శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు.రొటేషన్ పద్ధతి ద్వారా శాస్త్రీయంగా వార్డులను అదేవిధంగా రిజర్వేషన్లను ఎలాంటి ఒత్తిడి లేకుండా శాస్త్రీయంగా చేయాలన్నారు. కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ గారు సి ఎస్ ఆర్ రూ.2కోట్ల నిధులతో ఏరియా ఆసుపత్రికి పరికలను అందజేశారన్నారు. మున్సిపల్ కు వచ్చే నిధులు 14,15 ఫైనాన్స్ కేంద్ర ప్రభుత్వం నుంచే వస్తున్నాయని చెప్పారు. వేములవాడ మున్సిపల్ పరిధిలో నీటి పంపిణీ కోసం అమృత్ పథకం కింద కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి 13 కోట్ల నిధులను అందించారన్నారు. విద్య వైద్యం కోసం కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తామన్నారు. రాజన్న గుడి ప్రధాన రహదారి కూల్చి ఎన్ని రోజులు అవుతుంది దానిని రీ డెవలప్మెంట్ చేయడానికి ఎంత సమయం తీసుకుంటారో మీడియా ద్వారా ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆలయ అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు.గత పది సంవత్సరాలల్లో మున్సిపల్ అభివృద్ధిని ఏదైతే అవినీతిమయం చేసిన టిఆర్ఎస్ పార్టీ పోయిన తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కూడా వారు చేసిన పనులను అదే రకంగా కొనసాగిస్తూ చాలా అభివృద్ధికి నోచుకోకుండా మున్సిపాలిటీలను చేస్తున్నది. కాంగ్రెస్ పార్టీ ఈరోజు వేములవాడని చూసినట్లయితే గుడి ప్రధాన రహదారి మరి అది కూల్చే ఎన్ని రోజులు అవుతుంది మల్ల దాన్ని రీడ్ డెవలప్మెంట్ చేయడానికి ఎంత సమయం తీసుకుంటారని కూడా మీ ద్వారా మాకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈరోజు వేములవాడ ప్రాంతానికి సంబంధించిన రాజరాజేశ్వర స్వామి దర్శనాన్ని ప్రజలను ప్రజలకు దూరం చేసుడు తప్ప అధికార కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడు ఇక్కడ చేసింది ఏమీ లేదు. ఏరోజైతే వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని బంద్ చేసింద్రు అప్పటినుండి ఇప్పటివరకు ఆ దేవాలయంలో ఏమి అభివృద్ధి జరిగిందన్నది మీ



ద్వారా శ్వేతపత్రం విడుదల చేయాలని చెప్పి ఎమ్మెల్యే గారిని కోరుతున్నాను. ఎమ్మెల్యే గారు ఇక్కడ అభివృద్ధిని విడిచిపెట్టి అసెంబ్లీలో మాట్లాడి గుడి చెరువులో బోట్లకు పైసలు తీసుకొస్తున్న అని చెప్తున్నారు ప్రజలకు రాజన్నను దూరం చేసినావు కదా మరి సమ్మక్క సారక్క కన్నా రాజన్న దర్శనం కల్పిస్తావా లేదా అని చెప్పి మీ ద్వారా డిమాండ్ చేస్తున్నాం.వారు చేసిన పని పాపము ఉట్టిగానే పోదు కంపల్సరి వారి అనుభవిస్తారు. ఎవరైతే రాజన్న ప్రజలకు దూరం చేసే ప్రక్రియ చేసింది వాళ్ళు దానికి అంతగంతకు అనుభవిస్తూనే ఉంటారు మేము సమ్మక్క సారక్కకు రాజన్న దర్శనం కల్పిస్తామని చెప్పి మీరైతే పని స్టార్ట్ చేశారో అది ఎంత దూరం వచ్చిందో తప్పకుండా ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.వేములవాడ ప్రజల పట్టణ ప్రజల యొక్క పరిస్థితి దీనంగా మారింది..రోడ్లమీద దుమ్ము వ్యాపారాల్లో నష్టం ఈ శాసనసభ్యులు ప్రధాన పాత్ర కనుక వీటి అన్నింటిని దృష్టిలో పెట్టుకొని వేములవాడ ప్రాంత ప్రజలందరూ మాకు ఈసారి అవకాశం ఇవ్వండి మీకు అభివృద్ధి అంటే ఏందో చేసిపెడతామనీ రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి గారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ శ్రీ గంగాడి మోహన్ రెడ్డి గారు మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చెన్నమనేని వికాస్ రావు గారు మరియు మాజీ జిల్లా అధ్యక్షులు శ్రీ ప్రతాప రామకృష్ణ గారు రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీ కుమ్మరి శంకర్ గారు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ సిరికొండ శ్రీనివాస్ గారు మరియు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీ చంటి మహేష్ గారు మాజీ కౌన్సిలర్ శ్రీ రేగుల సంతోష్ బాబు గారు మరియు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వేములవాడ ఆలయ ఈవో రమాదేవి చేతులమీదుగా దుబ్బ రాజన్న జాతర పోస్టర్ ఆవిష్కరణ







**వేములవాడ, జనవరి, 10: ప్రజాజ్యోతి.** వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామంలో వెలసిన దుబ్బ రాజన్న స్వామి జాతర పోస్టర్‌ను వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో రమాదేవి చేతులమీదుగా ఘనంగా ఆవిష్కరించారు..17, 18 తేదీలలో భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న జాతర సందర్భంగా గ్రామస్తులు మరియు జాతర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈపోస్టర్ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ,దుబ్బారాజన్నఆశీస్సులతోజాతరనుసంప్రదాయముగా,శాంతియుతంగానిర్వహించాలని తెలిపారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, జాతర కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీమహాశక్తి ఆలయంలో బీజేపీ శ్రేణుల పూజలు

**కరీంనగర్ టౌన్, జనవరి 10( ప్రజాజ్యోతి):** కరీంనగర్ పట్టణంలోని



దివ్య క్షత్రం శ్రీ మహాశక్తి ఆలయంలో బిజెపి శ్రేణులు ప్రత్యేక పూజలు చేపట్టారు. .ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూభారత దేశ సాంస్కృతిక చిహ్నం సోమనాథ్ మందిరంపై 1000ఏళ్ల క్రితం జరిగిన అనాగరిక దండయాత్ర విచారక ఘటన ను గుర్తు చేసుకుంటూ దేశమంతా శివాలయాల్లో అభిషేకాలు చేయాలని బీజేపీ జాతీయ, రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు శ్రీ మహాశక్తి దేవాలయంలో పూజలు నిర్వహించినట్లు తెలిపారు. జనవరి 1026 లో సోమనాథ్ ఆలయం తన చరిత్రలో మొట్టమొదటి దాడిని ఎదుర్కొందన్నారు. ఆ తరువాత జరిగిన అనేక దాడులు కూడా మన శాశ్వతమైన విశ్వాసాన్ని సడలించలేకపోయాయని, పైగా ఈ దాడులు భారతదేశ సాంస్కృతిక ఐక్యతను మరింత బలోపేతం చేశాయన్నారు. ఆలయ పునర్నిర్మాణ పనులు జరిగి 75 ఏళ్లు కావస్తుందని, ప్రధాని నరేంద్ర మోదీ సోమనాథ్ ఆలయ అభివృద్ధి కోసం కంకణబద్ధులై ఉండటం పట్లా దేశ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని వారు ఈ సందర్భంగా తెలిపారు. . ఈ కార్యక్రమంలో బిజెపి తాజా మాజీ కార్పొరేటర్ బండ సుమరమణారెడ్డి, బిజెపి నేతలు , ప్రసన్నా రెడ్డి , సిద్ది సంపత్ , మహిళా భక్తులుతదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాలలో అంగన్వాడి విద్యార్థులు

## అంగన్వాడీ టీచర్ - ఎదుల్ల. దేవేంద్ర

**ధర్మారం,జనవరి10(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలంలోని



నాయకంపల్లి తండా అంగన్వాడి కేంద్రంలో టీచర్ ఎదుల్ల.దేవేంద్ర విద్యార్థులతో కలసి ముందస్తు సంక్రాంత్రి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.అంగన్వాడి టీచర్ విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రాంగణాన్ని ం ం గ ం ం ం గ ం ల ముగ్గులు,తోరణాలతో పల్లెటూరి వాతావరణాన్ని తలపించేలా అలంకరించారు.పాఠశాలలో రంగురంగుల కలర్లతో చిన్నారులు ముగ్గులు ఆకర్షణీయంగా వేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు సంక్రాంతి పండుగలో భాగమైనటువంటి భోగి పండ్లు ముగ్గులో చేర్చి,భోగి మంటలు వేశారు.విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి టీచర్ సకినాలు వివిధ రకాల పిండి వంటలు చేశారు.అంగన్వాడి కేంద్రంలో సంక్రాంతి శోభను తలపించారు.సంక్రాంతి పండుగ ప్రతి ఒక్కరికి గొప్పనైన పండుగనని చిన్నారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో లంబాడి తండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరథం రెడ్డి, అంగన్వాడి టీచర్ దేవేంద్ర,శిల్ప, ఏఎన్ఎం లక్ష్మ, స్వరూప ఆశా కార్యకర్తలు మమత,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అవయవదానంతో మరొకరికి చూపు

**సుల్తానాబాద్, జనవరి 10 (ప్రజా జ్యోతి):** మానసిక ఒత్తిడితో పురుగుల



మందు తాగి శుక్రవారం రాత్రి మృతి చెందిన సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన మారేడుగొండ రాజేశ్వరి అవయవదానంతో మానవత్వానికి ఆదర్శంగా నిలిచారు. మృతురాలి కళ్లను ఆమె చిన్నకుమారుడు రాజు అంగీకారం మేరకు ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి అప్పగించారు.ఈ సందర్భంగా వైద్యులు రాజేశ్వరి కళ్లను సేకరించి, దృష్టిలోపంతో బాధపడుతున్న ఇద్దరికి చూపు ప్రసాదించేందుకు వినియోగించనున్నట్లు తెలిపారు. విషాదకర పరిస్థితుల్లోనూ అవయవదానానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యుల నిర్ణయాన్ని పలువురు అభినందించారు.అవయవదానం ద్వారా మరణానంతరం కూడా జీవితాన్ని పంచవచ్చని, సమాజంలో మరింత మంది ఈ దిశగా ముందుకు రావాలని వైద్యులు కోరారు. రాజేశ్వరి కుటుంబ సభ్యుల ఔదార్యాన్ని మాజీ ఎంపిటిసి సభ్యులు మండల రమేష్. భానుచందర్రావు గ్రామస్థులు కొనియాడారు.

# పోలింగ్ కేంద్రాలపై ముందస్తు అధికారుల తనిఖీలు




**సుల్తానాబాద్, జనవరి 10: (ప్రజా జ్యోతి):** రానున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి ఎస్సై చంద్రకుమార్ తో పాటు మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ శనివారం పట్టణ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను విస్తృతంగా సందర్శించి పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్ల తదితర వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల రోజున ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.అలాగే ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేయడంతో పాటు, ఎన్నికల నిబంధనలు కట్టుదిట్టంగా అమలు చేయాలని తెలిపారు.

# మలబార్ గోల్డ్ డైమండ్స్ షో రూమ్ నగల విభాగాన్ని ప్రారంభించిన

### ఎమ్మెల్యే గంగుల

**కరీంనగర్ టౌన్, జనవరి 10 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా కేంద్రంలో గల తెలంగాణ చౌక్ వద్ద మలబార్ గోల్డ్ షో రూమ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన నగల విభాగాన్ని మాజీమంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ శనివారం ప్రారంభించారు.ప్రపంచంలోని ప్రముఖ ఆభరణాల రిటైలర్లలో ఒకటైన మలబార్ గోల్డ్ ఉ డైమండ్స్ తెలంగాణలోని ముఖ్యమైన ప్రాంతీయ మార్కెట్లలో తమ లభ్యత, కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరచడంపై బ్రాండ్ యొక్క నిరంతర దృష్టిని పునరుద్ఘాటిస్తూ, తాజా, ఆధునీకరించిన రూపంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కరీంనగర్ షోరూమ్ ను పునః ప్రారంభించినట్లు నిర్వాహకులు వెల్లడించారు..ఈ ప్రారంభోత్సవంలోఉత్తమ కొనుగోలు దారుడు రావికాంటి సంతోష్ కుమార్, సీనియర్ నాయకత్వ బృందంలో రిటైల్ ఆపరేషన్స్ (రెస్ట్ ఆఫ్ ఇండియా) హెడ్ సిరాజ్ పి.కె. తెలంగాణ జోనల్ హెడ్ షానిబ్ కె, అసిస్టెంట్ షోరూమ్ హెడ్ ఫవాజ్ కబీర్, నిర్వహణ బృందంలోని ఇతర సభ్యులతో పాటు, విశిష్ట అతిథులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



# నారాయణపూర్‌లో విద్యుత్ సమస్యలపై ఏఈ కిషోర్ విస్తృత పర్యటన

**సుల్తానాబాద్, జనవరి 10 (ప్రజాజ్యోతి):** సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై విద్యుత్ శాఖ ఏఈ కిషోర్ శనివారం విస్తృతంగా పర్యటించారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ రైతులు, గృహ వినియోగదారులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వినియోగదారులను అడిగి తెలుసుకుని, పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను సందర్శించిన ఏఈ, విద్యుత్ కనెక్షన్లకు అవసరమైన వైరింగ్, మీటర్ బాక్స్ ఏర్పాటు, ఇతర మౌలిక వసతులను పరిశీలించారు. రైతులకు సాగునీటి అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సరఫరా అందించడంతో పాటు, గృహ వినియోగదారులకు నిరంతర కరెంట్ అందించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.మీటర్లలో తలెత్తిన లోపాలు, కొత్త విద్యుత్ కనెక్షన్లు, లోడ్ పెంపు, ఫ్యూజ్ కాలిపోవడం వంటి సమస్యలపై వినియోగదారులతో ఏఈ విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ఎస్సీ కాలనీలోని విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని వెల్లడించారు.ఈ సందర్భంగా ఏఈ కిషోర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించడమే విద్యుత్ శాఖ ప్రధాన



లక్ష్యమని స్పష్టం చేశారు. వినియోగదారులు ఎదుర్కొనే సమస్యలను ఆలస్యం చేయకుండా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి పథకాన్ని అర్హులైన వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడుగుల సతీష్, ఉప సర్పంచ్ ఎరవెల్లి రామారావు, వార్డు సభ్యులు కల్లెపెల్లి దేవేందర్, మండల సదానందం బాలసాని రజిత, రమేష్, లైన్ ఇన్స్పెక్టర్ కొండయ్య, లైన్‌మన్ శ్రీనివాస్‌తో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి వీర్ గాథ అవార్డు కు ఎంపికైన పారమిత విద్యార్థిని

**కరీంనగర్ టౌన్, జనవరి 10 (ప్రజాజ్యోతి):** రక్షణ మంత్రిత్వ శాఖ, విద్యా మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహించే వీర్ గాథ ప్రాజెక్ట్ 5.0, 2025 సంవత్సరానికి గాను దేశవ్యాప్తంగా 1.92 కోట్ల మంది విద్యార్థులు ప్రాథమిక మాధ్యమిక, ఉన్నత విభాగాలలో పాల్గొన్నారు. జిల్లా, రాష్ట్రీయ స్థాయిల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అన్ని రాష్ట్రాల నుంచి 100 మంది విద్యార్థులను “సూపర్ 100” గా ఎంపిక చేయడం జరిగింది.పారమిత హెరిటేజ్ పాఠశాలకి చెందిన 9వ తరగతి విద్యార్థిని కృతి యెన్నం జాతీయ స్థాయిలో వీర్ గాథ 5.0 “సూపర్ 100” విజేతలలో ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ గోపికృష్ణ తెలిపారు. వీర్ గాథ 5.0 ప్రాజెక్ట్ భారతదేశ యోధులు/శౌర్య అవార్డు విజేతల విజయాల గురించి కవిత, పేరా, వ్యాసం, పెయింటింగ్ వంటి కళ-సమగ్ర కార్యకలాపాలపై నిర్వహించింది. న్యూఢిల్లీలోని కర్తవ్య పథ్ లో జరిగే 2026 గణతంత్ర దినోత్సవ పరేడ్ కు ప్రత్యేక అతిథిగా ఆహ్వానిస్తూ “సూపర్ 100” విజేతలను సత్కరిస్తారు. విద్యార్థినికి రూ. 10,000 నగదు బహుమతి, ప్రశంసాపత్రం



లభిస్తుంది.ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, రష్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు నాగరాజు రాము,గైడ్ టీచర్ వినయ్ ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

# చర్లపల్లి (ఆర్) గ్రామ సర్పంచ్ ను సన్మానించిన కరీంనగర్ బార్ అసోసియేషన్



**కరీంనగర్ టౌన్,జనవరి 10 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం చర్లపల్లి(ఆర్) గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన అడ్వకేట్ ఎట్టెపు కనకయ్య ను కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి కందుల అరుణ్ కుమార్ సీనియర్,జూనియర్ న్యాయవాదుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. న్యాయవాద వృత్తిలో రాణించి , న్యాయవాదుల కుటుంబం నుంచి కనకయ్య గ్రామ సర్పంచ్ గా ఎన్నిక కావడం చాలా సంతోషకరం గా ఉందని, భవిష్యత్తులో మరింత ఉన్నత మైన పదవులు చేపట్టాలని బార్ అసోసియేషన్ బాధ్యులు ఆకాంక్షించారు . గ్రామస్తులు కనకయ్యకు ఇచ్చిన సర్పంచ్ అవకాశాన్ని నిలబెట్టుకోని , ప్రజా సేవలో న్యాయవాదుల అవసరం ఉంటే తమ సహాయ సహకారాలు ఎల్లవేళల ఉంటాయని పలువురు న్యాయవాదులు కనకయ్యకు చెప్పారు.. ఈ సందర్భంగా సర్పంచ్ , అడ్వకేట్ కనకయ్య మాట్లాడుతూ బార్ అసోసియేషన్ బాధ్యులు నాగరాజు , అరుణ్ కుమార్ , న్యాయవాదులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# జగిత్యాల వెలమ సంక్షమ మండలి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**జగిత్యాల టౌన్,జనవరి10,ప్రజాజ్యోతిః**
జగిత్యాల వెలమ సంక్షమ మండలి వారి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి సుమారు 300 మంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు.ముందస్తు సంక్రాంతి వేడుకలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. తదుపరి భోగి మంటల కార్యక్రమాన్నీ నిర్వహించారు ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో సీనియర్ విభాగంలో యాచమనేని పవిత్ర, అయిల్నేని కవిత, అల్లాల మానస ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానంలో నిలిచారు.జూనియర్స్ విభాగంలో సురభి లాస్య,కనపర్తి సాయి శ్రీజ, దన్నపునేని ప్రగ్నిక సబ్ జూనియర్స్ విభాగంలో నర్నేని ఆరోహిణి, తూకుంట్ల సమన్విక, బోయినపల్లి జాన్వీ ప్రథమ, ద్వితీయ,తృతీయ స్థానంలో నిలిచారు.ఈ కార్యక్రమంలోవెలుమ సంఘము అద్యక్షులుఅయిల్నేని సాగర్ రావు ,ప్రధాన కార్యదర్శి దన్నపునేని వేణు గోపాల్ రావు ,ఉపాధ్యక్షులు బండారి దివాకర్ రావు, సురిగినేని కమలాకర్ రావు, కోశాధికారి వెన్నమనేని కృష్ణ రావు ,సంఘటిత కార్యదర్శులు అయిల్నేని రవీందర్ రావు ,ఇమ్మానేని ప్రశాంత్ రావు, కార్యవర్గ సభ్యులు:మేన్నేని సురేందర్ రావు,తాంద్ర అనిల్ రావు,యాచమనేని అజయ్ రావు, మెన్నేని ప్రవీణ్ రావు, కళకుంట్ల రాంప్రసాద్,పునుగోటి సురేందర్ రావు,మహిళా సభ్యులు బోయినపల్లి హరిప్రియ,అయిల్నేని శ్రీలత సలహా మండలి సభ్యులు, వొద్దినేని పురుషోత్తం రావు, ముప్పాళ్ళ రామచంద్రరావు మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సోమనాథ్ స్వాభిమాన పర్వం--2026 : ముస్తాబాద్‌లో ఘనంగా ప్రత్యేక పూజలు



**ముస్తాబాద్, జనవరి 10( ప్రజా జ్యోతి ):**
భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో, మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతికుమార్ అధ్యక్షతన రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సోమనాథ్ స్వాభిమాన పర్వం--2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.1026 సంవత్సరంలో గజినీ మహమ్మద్ గుజరాత్ రాష్ట్రంలోని సౌరాష్ట్ర తీర ప్రాంతంలో ఉన్న ప్రసిద్ధ సోమనాథ్ మహాదేవాలయంపై దాడి చేసి ఆలయాన్ని కూల్చివేశాడు. ఈ అనాగరిక దండయాత్ర ద్వారా భారతీయ సంస్కృతి, విశ్వాసం, నాగరికతలకు తీవ్రమైన గాయం కలిగింది. ఆ ఘటనకు 2026 సంవత్సరానికి వెయ్యి సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, వెయ్యి సంవత్సరాలుగా సహనానికి, పునరుజ్జీవనానికి ప్రతీకగా నిలిచిన సోమనాథ్ మందిర గౌరవాన్ని చాటేందుకు ఈ రోజును సోమనాథ్ స్వాభిమాన పర్వంగా నిర్వహించారు.అలాగే 1026లో జరిగిన దండయాత్ర మూడు రోజుల పాటు (జనవరి 8, 9, 10) కొనసాగిన నేపథ్యంలో, ఆ హృదయ విదారక ఘటనను స్మరించుకుంటూ సోమనాథ్ సమగ్రతకు నిరాజనం అర్పిస్తూ ముస్తాబాద్ పట్టణంలోని శివకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, హారతులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలోమండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,మెంగని మహేందర్,పోతుగల్ ఉపసర్పంచ్ కోల కృష్ణ,వార్డు సభ్యులు సంజీవ్, వేణు, చికోటి మహేష్, చిట్టినేని శ్రీనివాస్ రావు, వరి వెంకటేష్,పప్పుల శ్రీకాంత్, మీస స్వామి, ఒరగంటి సత్యం, రంజాన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ షాత్రాజ్ పల్లి లో అభివృద్ధి పనులుకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వవిప్

**వేములవాడ, జనవరి, 10:ప్రజాజ్యోతి.**
వేములవాడ మున్సిపల్ విలీన గ్రామం అయిన శత్రాజ్ పల్లి 1 వార్డు, 2 వార్డు పరిధిలో 23 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు..అనంతరం శత్రాజ్పల్లి లో 1 కోటి 43 లక్షలతో నిర్మిస్తున్న 30 పడుకల ప్రభుత్వ



ఆసుపత్రిని పరిశీలించారు.పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇట్టి కార్యక్రమం లో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి. రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సంగ. స్వామి,రాజేశం, కాంగ్రెస్ నాయకులు, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు

# న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి క్రికెట్ పోటీలు

## టాస్ వేసి క్రీడలను ప్రారంభించిన సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్.



**వేములవాడ, జనవరి, 10: (ప్రజాజ్యోతి):**
వేములవాడ కోర్టులో విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్ లకు న్యాయవాదుల సంఘం అధ్యక్షలు గుడిసె సదానందం ఆదేశానుసారం సాంస్కృతిక క్రీడల కార్యదర్శి గుజ్జె మనోహర్ నేతృత్వంలో శనివారం క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ క్రికెట్ పోటీలను వేములవాడ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు. ఈ క్రీడల్లో కోర్టు సిబ్బంది కోర్టు కానిస్టేబులు ఒక జట్టుగా, న్యాయవాదులు ఒక జట్టుగా ఏర్పడి క్రికెట్ ఆడారు. ఎంతో రసవత్తరంగా సాగిన క్రికెట్ ఆటను సీనియర్ సివిల్ జడ్జి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు వీక్షంచారు.క్రీడాకారులకు సీనియర్ సివిల్ జడ్జి టీషర్టులను అందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ మండలం ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షనిగా తాళ్ల విజయ్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**ముస్తాబాద్, జనవరి 10( ప్రజా జ్యోతి ):**ముస్తాబాద్ మండలంలోని





వివిధ గ్రామాల ఉప సర్పంచ్‌లు పత్రిక సమావేశం ఏర్పాటు చేసి, ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి ని ముస్తాబాద్ మండలం ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షనిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా తాళ్ల విజయ్ రెడ్డి మాట్లాడుతూ, మండలంలోని ఉప సర్పంచ్‌లకు సంబంధించి ఏ సమస్య ఎదురైనా ముందుండి పరిష్కరించేందుకు కృషి చేస్తానని, అందరి సహకారంతో ఫోరాన్ని బలోపేతం చేస్తానని తెలిపారు.అదేవిధంగా ఫోరం ప్రధాన కార్యదర్శిగా కోల కృష్ణ గౌడ్ ని, ఉపాధ్యక్షులుగా పల్లె ఆనంద్, మార్కంటి వినోద్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను కూడా నియమించారు.ఈ సమావేశంలో మండలంలోని ఉప సర్పంచ్‌లు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వేములవాడ మున్సిపల్ పై బి జె పి జెండా ఎగురాలి

**వేములవాడ, జనవరి, 10: (ప్రజాజ్యోతి.)**వేములవాడ పట్టణంలో



మున్సిపల్ ఎన్నికల పై బీజేపీ పార్టీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ అధ్వర్యంలో సమావేశంపాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షడు రెడ్డవేయిన గోపి, బిజెపి నేతలు ప్రతాప రామకృష్ణ, డా. వికాస్ రావు వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ఒక్కసారి అవకాశం ఇవ్వాలి రాజన్న ఆలయ అభివృద్ధి ఏమేరకు జరిగిందో శ్వేత పత్రం విడుదల చేయాలిరొటేషన్ పద్ధతి ద్వారా శాస్త్రీయంగా వార్డులను అదేవిధంగా రిజర్వేషన్లను ఏలాంటి ఒత్తిడి లేకుండా శాస్త్రీయంగా చేయాలీఅమృత్ పథకం ద్వారా మున్సిపల్ కేంద్రం నిధులు వస్తాయని చెప్పారు.

# ఇండియన్ బుల్స్ ధని ఫైనాన్స్

## పేరుతో తక్కువ వడ్డీరేట్లకు లోన్స్ అంటూ మోసాలు.

**వేములవాడ, జనవరి, 10:** (ప్రజాజ్యోతి.)అంతరాష్ట్ర సైబర్ ప్రధాన నిందుతుడు అరెస్ట్,రిమాండ్ కి తరలింపు.దేశవ్యాప్తంగా ఎన్సీఆర్పి పోర్టల్ నందు 30 ఫిర్యాదులు.గతంలో ముగ్గురు నిందుతులను రిమాండ్ కి తరలించడం జరిగింది..ఎలావాడ రూరల్ సర్కిల్ కార్యాలయంలో వివరాలు వెల్లడించిన వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి ఐపీఎస్.నిందితుడి వివరాలు..1.లక్కీ కుమార్ ఏ సదానంద్ కుమార్, తండ్రి:శంకర్ , వయస్సు: 21 సం., కులం: సాహు, వృత్తి: ప్రైవేట్ జాబ్, నివాసం: ఖిజువా, బహదూర్పుర్, నవ్వాడ, బీహార్ రాష్ట్రం.బీహార్ రాష్ట్రం, బహదూర్పుర్ గ్రామానికి చెందిన లక్కీ కుమార్ అనే వ్యక్తి గతంలో హైదరాబాద్లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహిస్తూ జీవించగా,వ్యాపారం సరిగా సాగకపోవడంతో బీహార్కు తిరిగి వెళ్లాడు.అనంతరం ఆన్లైన్ లోన్ల పేరుతో ప్రజలను మోసం చేయాలని పథకం రూపొందించాడు. అందులో భాగంగా నిందితుడు తన సహచరులైన అనిల్ నాయక్, బోడ రజిత మరియు భరత్ రాజు కలిసి అనే పేరుతో నకిలీ పేజీని సృష్టించి,తక్కువ వడ్డీ రేట్లతో లోన్లు ఇస్తామని ప్రచారం చేసాడు.ఆ పేజీని సందర్శించిన వారి ఫోన్ నంబర్లను సేకరించి, వారికి ఫోన్ చేసి లోన్ వివరాలు చెబుతూ నమ్మకం కలిగించేవారు.ఈ క్రమంలో బాధితుల నుంచి ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ తదితర గుర్తింపు పత్రాలు సేకరించి,లోన్ ప్రాసెసింగ్ ఫీజు, ఇతర ఛార్జీల పేరుతో డబ్బులు వసూలు చేసి, అనంతరం లోన్ మంజూరు చేయకుండా మోసం చేసినట్లు గుర్తించారు. బాధితుల నుంచి వసూలు చేసిన డబ్బులను వివిధ స్కానర్ కోడ్లు, మినీ ఏటీఎం కేంద్రాల ద్వారా తీసుకొని నగదుగా మార్చుకునేవారు.అందులో భాగంగా ఫజుల్ నగర్ గ్రామానికి చెందిన పొగుల మల్లేశం అనే వ్యక్తికి కాల్ చేసి సమాజిక మాధ్యమాల్లో ఇండియన్ బుల్స్ ధని " తక్కువ వడ్డీ రేట్లను లోన్లు ఇటున్నట్టు చూసి అట్టి లింక్ ఓపన్ చేయగా నా మొబైల్ ఫోన్ కి కాల్ చేసి మీకు 5 లక్షల లోన్ వస్తుంది అని తెలుపగ అందుకు కాను వాళ్ళు చెప్పిన విధంగా ప్రాసెసింగ్ ఫీజు అని విడుతల వారిగా 1,18,400/- పంపడం జరిగింది.అనంతరం కూడా లోన్ కి సంబంధించి ఎలాంటి సమాచారం ఈవ్వకపోవడంతో మోసపోయిన గ్రహించి జిల్లా సైబర్ క్రైమ్ లో పిర్యాదు చేయగా వేములవాడ రూరల్ స్టేషన్ లో కేసు నమోదు చేసి గతంలో లక్కీ కుమార్ కి సహకరించిన ముగ్గురు వ్యక్తులను అనిల్ నాయక్, బోడ రజిత మరియు భరత్ రాజ్ లను అరెస్ట్ చేసి రిమాండ్ చేయడం జరిగిందని, ప్రధాన నిందుతుడు లక్కీ కుమార్ ని వేములవాడ రూరల్ సి.ఐ ఆధ్వర్యంలో సైబర్ ఆర్.ఎస్.ఐ జునైద్, రూరల్ ఎస్.ఐ వెంకట్రాజం కానిస్టేబుల్ కిట్టు, చందు లతో టీమ్ ఏర్పాటు చేసి సాంకేతికత ఆధారంగా హర్యానాలో అదుపులోకి తీసుకొని ఈరోజు రిమాండ్ కి తరలించడం జరిగిందని నిందుతునిపై.దేశవ్యాప్తంగా చీజ్రా పోర్టల్ నందు 30 ఫిర్యాదుల వరకు ఉన్నవని వేములవాడ ఏఎస్పీతెలిపారు.ప్రజలు ఆన్లైన్ లోన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, లింక్స్, ఫేస్బుక్ పేజీలను నమ్మి వ్యక్తిగత వివరాలు లేదా డబ్బులు పంపవద్దని పోలీసులు హెచ్చరించారు. ఆన్లైన్ మోసాలకు గురైన వారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్ను లేదా సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ 1930ను సంప్రదించాలని సూచించారు.



## సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియంలో సంక్రాంతి సంబరాలు

**తంగళ్లపల్లి జనవరి10** (ప్రజా జ్యోతి)తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం మండేపల్లిలో సంక్రాంతి సంబరాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాధగోని సాగర్ మరియు పాఠశాల కరస్పాండెంట్ కొక్కుల శ్రీనివాస్,ప్రిన్సిపాల్ పూర్ణిమ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు,గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.



# జిరాంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

**18న ఖమ్మం సిపిఐ శతాబ్ది ముగింపు సభను జయప్రదం చేయాలి**

**-- సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 10, (ప్రజాజ్యోతి):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన జిరాంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఐ మాజీ ఎమ్మెల్యే, మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శనివారం పెద్దపల్లిలో నిర్వహించిన సభలో ఆయన ఈ మేరకు మాట్లాడారు.సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం నేతృత్వంలో పెద్దపల్లి కేంద్రంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్ నుంచి వందలాది మంది కార్యకర్తలు ఎర్రజెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిరి ఫంక్షన్ హాల్లో జరిగిన సభలో పట్టణం అంతా ఎరుపెక్కింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా చాడ వెంకటరెడ్డితో పాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపై 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, వాటి ముగింపుగా జనవరి 18న ఖమ్మంలో జరిగే బహిరంగ సభను ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు దేశంలో జరిగిన అనేక ప్రజా ఉద్యమాలకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించిందని గుర్తు చేశారు.మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే జిరాంజీ చట్టాన్ని తీసుకువచ్చిందని ఆయన ఆరోపించారు. గతంలో కేంద్రం 90 శాతం నిధులు అందించగా, ఇప్పుడు 60 శాతానికి కుదించి మిగతా భారం రాష్ట్రాలపై మోపడం ద్వారా ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే ప్రయత్నం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా కార్మికుల హక్కులను కాలరాస్తూ ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగుగా విభజించి కార్పొరేట్లకు అనుకూలంగా పాలన సాగిస్తున్నారని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఆపరేషన్ కగార్ పేరుతో నక్సల్స్పై ఎన్కౌంటర్లు, ఆదివాసీలపై దాడులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ఎల్ఐసీ వంటి సంస్థల నిధులను కార్పొరేట్లకు దారదత్తం చేస్తున్నారని ఆరోపించారు.కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలంటే శతాబ్ది ఉత్సవాలను ఉద్యమంగా మార్చాలని, ఖమ్మం సభకు వేలాదిగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, గోసిక మోహన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కె. కనకరాజు, తాళ్లపల్లి మల్లయ్య, కదారి సునీల్, మద్ది ఎల్లయ్య, మార్కాపురి సూర్య, తాళ్లపల్లి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పూసాల రమేష్, బాలసాని లెనిన్, రేణిగుంట్ల ప్రీతం, ఆరేపల్లి మానస్, కల్లేపల్లి నవీన్, కన్నం లక్ష్మనారాయణ, మాటేటి శంకర్, శనిగరపు చంద్రశేఖర్, రాజారత్నం, ఆసాల రమ, తొడుకునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వందలాది మంది సిపిఐ కార్యకర్తలు సభకు హాజరయ్యారు.

# కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు




**కరీంనగర్ టౌన్, జనవరి 10( ప్రజాజ్యోతి):** నగరంలోని కట్టరాంపూర్లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలనుఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులతో రంగోలి పోటీలు నిర్వహించగా, వారు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. పాఠశాల ప్రాంగణం అందమైన రంగోలి నమూనాలతో కళకళలాడింది.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు సంక్రాంతి పండుగ రైతులకు ఎంత ముఖ్యమైనదో, పంటల పండుగగా దీని విశిష్టత ఏమిటో వివరించారు. రైతుల కష్టం, వ్యవసాయ ప్రాధాన్యత గురించి కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు.పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సంప్రదాయాల పట్ల గౌరవం, సంస్కృతి పై అవగాహనను పెంపొందిస్తాయని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి ప్రతిభను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గున్నాల అర్చన, వైస్ ప్రిన్సిపాల్ సందీప్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు చురుకుగా పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# రాచర్ల గొల్లపల్లిలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభం

**గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్**



**ఎల్లారెడ్డిపేట జనవరి 10(ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి శనివారము ఉదయం 10 గంటలకు జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ పాలకవర్గం ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 20వేల రూపాయలు ,రెండో బహుమతి పదివేల రూపాయలు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ,మ్యాన్ ఆఫ్ ది సిరీస్, ఉంటాయని క్రికెట్ పోటీ నిర్వాహకులుగా తీగల ప్రకాష్ గౌడ్ ,మహమ్మద్ జబార్, సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పింజర్ల దేవయ్య, దాసరి గణేష్ ,రాజిరెడ్డి, రాజు, పరశురాములు గౌడ్ ,ఆది మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలి

**సీసీటీవీ కెమెరాల పనితీరును తప్పనిసరిగా పరిశీలించాలి.-ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యం**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి 10:
రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లకు చెందిన ప్రజలు పండుగలు, సెలవులు, వివాహాలు తదితర సందర్భాల్లో ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని,చోరీలు మరియు ఇతర నేరాలు జరగకుండా స్వీయ రక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఒక ప్రకటనలో సూచించారు.ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే ముందు తలుపులు,కిటికీలు, గేట్లు సక్రమంగా మూసి ఉన్నాయా లేదా అన్న విషయాన్ని పూర్తిగా పరిశీలించుకోవాలని తెలిపారు.అలాగే ఇళ్లలో లేదా ఇంటి పరిసర ప్రాంతాల్లో అమర్చిన సీసీటీవీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయా, రికార్డింగ్ జరుగుతోందా,నైట్ విజన్ సదుపాయం సక్రమంగా ఉందా అనే అంశాలను తప్పనిసరిగా తనిఖీ చేసుకోవాలని సూచించారు.సీసీటీవీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తే నేరాలకు పాల్పడే వ్యక్తుల్లో భయాన్ని కలిగించడంతో పాటు,ఏదైనా అనుకోని ఘటన జరిగినా నిందితులను గుర్తించేందుకు ఎంతో ఉపయోగపడుతాయని సీపీ పేర్కొన్నారు. ఇంటర్నెట్ సదుపాయం కలిగిన సీసీటీవీ కెమెరాలైతే మొబైల్ ఫోన్ యాప్ ద్వారా లైవ్ ఫుటేజ్ వీక్షంచే ధంగా ముందుగానే సెటప్ చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా,ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే విషయాన్ని పొరుగువారికి లేదా నమ్మకమైన వ్యక్తికి ముందుగా తెలియజేయడం, అవసరమైతే సంప్రదింపు ఫోన్ నంబర్ ఇవ్వడం భద్రతకు మరింత దోహదపడుతుందని తెలిపారు.రాత్రి సమయాల్లో ఇంటి వెలుపల లైట్లు వెలిగేలా టైమర్ ఏర్పాటు చేసుకోవడం వల్ల ఇల్లు ఖాళీగా ఉందనే అనుమానం కలగకుండా ఉంటుందని వివరించారు.ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా కదలికలు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని,లేదా డయల్ 100 లేదా 112కు ఫోన్ చేయాలని పోలీస్ కమిషనర్ ప్రజలను కోరారు.ప్రజల సహకారంతోనే నేరాల నివారణ సాధ్యమవుతుందని, ప్రతి పౌరుడు భద్రత విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఇష్టనుసారంగా రోడ్డు మీద ఇసుకౌ కుప్పలు కుప్పలుగా

**వీణవంక మండలం కొండపాక గ్రామంలో అక్రమ ఇసుక నిల్వలు**



**వీణవంక, జనవరి 10,( ప్రజాజ్యోతి ):**
వీణవంక మండలం కొండపాక గ్రామం లో ప్రధాన రహదారులపై అనుమతి లేకుండా ఇసుకను కుప్పలు కుప్పలుగా నిల్వ చేయడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. గ్రామాల మధ్య రోడ్లపై, నివాస ప్రాంతాలకు సమీపంలో ఇసుక వేయడం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. ధూళి కారణంగా ప్రజలకు శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తుతున్నాయనిస్థానికులుఆవేదనవ్యక్త చేస్తున్నారు.అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను వెంటనే తొలగించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి రహదారి భద్రతను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు.

# చైనా మాంజా విక్రయాలపై పోలీసుల విస్తృత తనిఖీలు



**సుల్తానాబాద్, జనవరి 10 (ప్రజా జ్యోతి):**
చైనా మాంజాను విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తప్పవని సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్రకుమార్ హెచ్చరించారు. శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించి, వివిధ దుకాణాల్లో చైనా మాంజా విక్రయం జరుగుతోందా లేదా అన్నదానిపై పరిశీలన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అతి ప్రమాదకరమైన చైనా మాంజా కారణంగా ఇప్పటికే అనేక మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ముఖ్యంగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గాలిపటాలు ఎగురవేసే సమయంలో చైనా మాంజా వల్ల పలువురికి తీవ్ర గాయాలు అవుతున్నాయని పేర్కొన్నారు. కొన్నిసార్లు చేతులు తెగిపోవడం, తెగిపోయిన మాంజా రోడ్లపై పడిపోవడంతో వాహనదారులు, పాదచారులకు తగిలి తీవ్ర ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వివరించారు. ఈ ఘటనల్లో ప్రాణనష్టం కూడా సంభవించినట్లు తెలిపారు.ఇలాంటి ప్రమాదాల నివారణకు ఎట్టి పరిస్థితుల్లోనూ చైనా మాంజాను విక్రయించవద్దని, నిబంధనలు అతిక్రమించి విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు చైనా మాంజాను వినియోగించకుండా సాధారణ గాలిపటాలను మాత్రమే ఎగురవేయాలని సూచించారు.ఒకరి ఆనందం మరొకరికి విషాదంగా మారకూడదని, అందరూ అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని కోరారు. సురక్షత వాతావరణంలో ఆనందోత్సవాల మధ్య సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీల్లో ఎస్సై చంద్రకుమార్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఐ శతజయంతి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

**పోతుగల్ గ్రామంలో ఘనంగా ప్రారంభమైన సిపిఐ 100వ సంవత్సర ఉత్సవాలు**



**ముస్తాబాద్, జనవరి 10( ప్రజా జ్యోతి ):ం**
న్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100 సంవత్సరాల శతజయంతి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఘనంగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ కార్యదర్శి కామ్రేడ్ గుంటి వేణు మాట్లాడుతూపేద ప్రజల హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల చైతన్యం కోసం నిరంతరం పోరాటం చేసిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అని పేర్కొన్నారు. శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అఖిల భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా వాడవాడలా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11వ తేదీ ఉదయం 11 గంటలకుసిపిఐ జాతీ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి (హైకోర్టు న్యాయవాది),పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నరసయ్య,సిపిఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరుకానున్నారు.11వ తేదీ ఉదయం ముస్తాబాద్ మేజర్ పంచాయతీ కార్యాలయం నుంచి రైతు వేదిక వరకు ఊరేగింపు నిర్వహించి, అనంతరం సిపిఐ జెండా ఆవిష్కరణ చేయనున్నారు. మధ్యాహ్నం 1 గంటలకు పోతుగల్ బస్టాండ్ ఆవరణలో సిపిఐ శతజయంతి ఉత్సవాల బహిరంగ సభ నిర్వహించబడుతుంది.100 సంవత్సరాల సుదీర్ఘ కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో అనేక ఉద్యమాలను నిర్మించి, అనేక త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ అని వారు తెలిపారు. 1952లో జరిగిన తొలి పార్లమెంట్ ఎన్నికల్లో 68 స్థానాలు గెలిచి దేశానికి మార్గదర్శకంగా నిలిచిందని గుర్తు చేశారు.'దున్నేవానికి భూమి' నినాదంతో లక్షలాది ఎకరాల భూములను ప్రజలకు అందించిందని, తెలంగాణలో నైజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి 3000 గ్రామాలను విముక్తం చేసి, జమీందారీ వ్యవస్థను కూల్చిన ఘన చరిత్ర సిపిఐదని తెలిపారు.ముస్తాబాద్ మండలానికి చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు తన్నీరు గోపాల్ రావు పోరాట చరిత్రను ప్రజలు స్మరించుకునే విధంగా, వారి త్యాగాలకు శిరస్వందనం చేయడానికి స్మారక భవన నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.ఈ సందర్భంగా పోతుగల్ సిపిఐ కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ నాయకులు అనవేని భూదన్న,ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు ప్రణయ్,సిపిఐ జిల్లా నాయకులు ఎలగందుల నరేందర్, రాయమ్ వెంకటేష్, గుణవేణి కనకయ్య, గొడుగు భద్రయ్య, షేర్ల ప్రశాంత్, జియాంగిటి కిషన్, సెల్కమ్ ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# కర్ర తిరుపతి రెడ్డి మాతృమూర్తి మృతి నివాళులు అర్పించిన వొడితల ప్రణవ్

**వీణవంక, జనవరి 10,( ప్రజాజ్యోతి ):**వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి చెందిన కర్ర తిరుపతి రెడ్డి మాతృమూర్తి శనివారం ఉదయం మరణించగా, వారి భౌతికకాయానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ కష్టసమయంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నేడు సంక్రాంతి ముగ్గుల పోటీలు

**మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి- బీసీ జేఏసీ నేతలు**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి): బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడంలో భాగంగా మహిళలకు భాగస్వామ్యం కల్పించేందుకు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ, ఉద్యమాన్ని వివిధ రూపాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు, మహిళల చురుకైన భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకే ఈ ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మహిళలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. బీసీ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్పర్సన్ దాసరి ఉష ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని శాంతినగర్ గీతాంజలి పబ్లిక్ స్కూల్లో ఈ ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో మహిళలు తమ ప్రతిభను ప్రదర్శించి విజేతలుగా నిలవాలని కోరారు. పోటీల్లో గెలుపొందిన మొదటి పది మంది విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఇతర వివరాల కోసం 8096827777, 6302413255 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ నల్లవెల్లి శంకర్, మహిళ కన్వీనర్ మరియు ముగ్గుల పోటీ ఇన్చార్జ్ సిరివేణి స్వప్న, కన్వీనర్లు సలేంద్ర కొమరన్న, కన్న రమేష్, బొల్లం భూమేష్, నార్ల అంజయ్య, ఆసరి రాజయ్య, గంధం శేఖర్, సాగంటి కొండయ్య, సాగంటి లక్ష్మణ్, కోమల్ల ఓదేలు, ఆవుల లక్ష్మయ్య, అబ్దుల్ మాలిక్, ఏ. అరుణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజక వర్గ 'ఇన్ఛార్జి'గా వెలిచాల రాజేందర్ రావు నియామకం



కరీంనగర్ బ్యూరో, జనవరి 10( ప్రజాజ్యోతి): ఉమ్మడి కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జిగా వెలిచాల రాజేందర్ రావు నియమితులయ్యారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ఛార్జి మీనాక్షి నటరాజన్ సూచనల మేరకు, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ శనివారం ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. **ముఖ్యమంత్రికి 'కార్పొరేషన్ల గిఫ్ట్'గా ఇస్తాం: వెలిచాల:** తన నియామకంపై వెలిచాల రాజేందర్ రావు స్పందిస్తూ, అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసి, ఆ విజయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా అందిస్తామని పేర్కొన్నారు. సమన్వయంతో ముందుకు: డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇతర సీనియర్ నాయకులను కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు., సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఇతర రాష్ట్ర స్థాయి నాయకులకు రాజేందర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. **శ్రేణుల్లో నూతన ఉత్సాహం:** వెలిచాల రాజేందర్ రావు నియామకంతో కరీంనగర్ కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త జోష్ నెలకొంది. పార్టీ ముఖ్య నాయకులు, మాజీ కార్పొరేటర్లు, సర్పంచులు, అభిమానులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో పార్టీ ఇకపై మరింత దూకుడుగా ముందుకు సాగుతుందని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ముగ్గులు శుభ ఫలాలకు ప్రతీకఅల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి

**అల్ఫోర్స్ విద్యాసంస్థల వారి ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు**






కరీంనగర్ టౌన్, జనవరి 10 (ప్రజాజ్యోతి): ముగ్గులు శుభ ఫలాలకు ప్రతీకాని, లక్ష్మదేవిని ఇంటికి ఆహ్వానిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక నగరంలోని ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో అల్ఫోర్స్ విద్యార్థుల మాతృమూర్తులకు నిర్వహించిన ముగ్గుల పోటీల నిర్వహణ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ముగ్గుల భారతీయ సాంప్రదాయ కళారూపాలని తెలిపారు. ముగ్గులు కేవలం అలంకరణే కాదు మన సంస్కృతిలో భాగంఅబ్రీశ్రీ ప్రాచీన కాలం నుండి వస్తున్నటువంటి ఈ సాంప్రదాయం నేటికీ సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందినప్పటికీ ముగ్గుల యొక్క ప్రాముఖ్యత తక్కువ చేయలేరని పేర్కొన్నారు. ఈ పోటీలకు సుమారు 310 పైగా మహిళలు హాజరై వారి సృజనాత్మకతను చక్కటి ముగ్గుల రూపాలలో ప్రదర్శించారు. మొదటి మూడు స్థానాలలో నిలిచిన మహిళలకు నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు. మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి, ములుగు జిల్లాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పర్యటన

**అభివృద్ధి పనుల ప్రారంభం, ప్రజా కార్యక్రమాల్లో పాల్గొననున్న మంత్రి**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, జనవరి 10 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార ద ప్రజాసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జనవరి 11న పెద్దపల్లి, ములుగు జిల్లాల్లో పర్యటించనున్నట్లు అధికారులు తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 7 గంటలకు హైదరాబాద్ హిమాయత్నగర్లోని మంత్రి నివాసం నుంచి బయలుదేరి, ఉదయం 11 గంటలకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చేరుకుంటారు. అనంతరం గోదావరిఖని ప్రాంతంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. గోదావరిఖని పట్టణంలో పలు అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను మంత్రి ఆవిష్కరించనున్నారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగే ప్రజా సమావేశంలో పాల్గొని, ఇందిరమ్మ ఇండ్లు, పటాన్--2 బెనిఫిషియరీలకు సంబంధించిన ప్రక్రియలను పంపిణీ చేయనున్నారు. మధ్యాహ్నం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, రామగుండంలో భోజన విరామం అనంతరం, హెలికాప్టర్ ద్వారా ములుగు జిల్లాకు వెళ్లనున్నారు. ములుగు జిల్లా ఎటుర్నాగారం మండలం ఎద్దారం గ్రామంలో హెలికాప్టర్ దిగిన అనంతరం శ్రీ మేదారంసమ్మక్క--సారలమ్మ ఆలయాన్ని దర్శించి, అక్కడ చేపట్టిన అభివృద్ధి పనులను సమీక్షించనున్నారు. అనంతరం తిరిగి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్కు బయలుదేరి సాయంత్రానికి హిమాయత్నగర్ నివాసానికి చేరుకుంటారు. మంత్రి పర్యటన నేపథ్యంలో పెద్దపల్లి, ములుగు జిల్లాల కలెక్టర్లు, పోలీస్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖకు సూచించారు.

# ముందస్తు సంక్రాంతి సంబరాలు శుభోదయం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఘనంగా జరిగాయి



తంగళ్ళపల్లి జనవరి 10 (ప్రజా జ్యోతి): శుభోదయం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ తంగళ్ళపల్లి మరియు సిరిసిల్లలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం జరిగింది. సంబరాలలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఈ సంక్రాంతి పండుగను ఆంధ్రప్రదేశ్ తమిళనాడు మరియు తెలంగాణలో ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తంగళ్ళపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉపేంద్ర చారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి లతారెడ్డి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ పద్మశ్రీ,పి ఈ టి అజయ్ కుమార్, కంప్యూటర్ శ్రీనివాస్, సిరిసిల్ల బ్రాంచ్ పాఠశాల ఇంచార్జ్ లావణ్య, అకాడమిక్ ఇంచార్జ్ సాయి ప్రియ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కోటా పబ్లిక్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసే గొప్ప పండుగ సంక్రాంతి**

**కోట పబ్లిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి**




**కరీంనగర్ టౌన్ జనవరి 10 (ప్రజా జ్యోతి):** నగరంలోని రేకుర్తిలో కోటా పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ వాతావరణాన్ని ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఈ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని భావితరాలకు పరిచయం చేసే మహత్తర పండుగ అని పేర్కొన్నారు. ఆధునిక విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో అవసరమని అన్నారు. విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, కుటుంబ బంధాలు, పండుగల ప్రాముఖ్యతను పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. సంక్రాంతి పండుగ వ్యవసాయంతో ముడిపడి ఉన్నదని, కష్టపడి పని చేసిన రైతుకు కృతజ్ఞతలు తెలిపే పండుగగా దీనికి ప్రత్యేక గుర్తింపు ఉందని వివరించారు. విద్యార్థులు ఈ విలువలను అవగాహన చేసుకొని జీవితంలో అనుసరించాల్సిన అవసరం ఉందని సూచించారు. పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులు, పంట గుత్తులు, గొబ్బెమ్మలు, కడియాలు, బంతిపూల అలంకరణలతో సుందరంగా ముస్తాబు చేశారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత ఉట్టిపడేలా చేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయివిద్యార్థులు నిర్వహించిన సంక్రాంతి పాటలు, జానపద నృత్యాలు, హరికథ శైలిలో ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల నృత్యాలు, పాటలు ప్రేక్షకులను అలరించాయి. పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు అందరి ప్రశంసలు పొందాయి., కోటా విద్యాసంస్థలు విద్యార్థుల శారీరక, మానసిక, సాంస్కృతిక అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నాయని తెలిపారు. విద్యతో పాటు విలువలతో కూడిన విద్యను అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ వేడుకలను విజయవంతంగా ముగించారు.

# పురుషులకూ ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలి



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి 10:** మహిళలతో సమానంగా పురుషులకు కూడా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ ప్రభుత్వాన్ని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన నేపథ్యంలో, అదే విధానాన్ని పురుషులకూ వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో మహిళలతో పాటు పురుషులు కూడా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించారని ఆయన గుర్తు చేశారు. మహిళలకు ఒక విధంగా, పురుషులకు మరో విధంగా సౌకర్యాలు కల్పించడం సమానత్వ సూత్రాలకు విరుద్ధమని సురభి శ్రీధర్ అభిప్రాయపడ్డారు. సమానత్వం అంటే ఒక వర్గానికే ఉచిత ప్రయాణ సౌకర్యాలు కల్పించడమేనా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మహిళలకు కల్పించినట్లే పురుషులకు కూడా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు.

# పట్టణ అభివృద్ధికి మరింత వేగం పెంచుతాం

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**సుల్తానాబాద్, జనవరి 10: ( ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధిలో మరింత వేగం పెంచుతామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం పట్టణంలోని 11, 13, 14, 15 వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో మౌలిక వసతుల కల్పనే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఇప్పటికే రూ. 20 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, మరో రూ. 15 కోట్ల నిధులను సమకూర్చనున్నట్లు తెలిపారు. సుల్తానాబాద్ చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేసేందుకు రూ. 8.30 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. పూసాల శంభునికుంట చెరువును కూడా మినీ ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. శంభునికుంట నుంచి ఆరేపల్లి వరకు రోడ్డును ఆధునికీకరించి డివైడర్‌తో కూడిన లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి శాంతినగర్ వరకు రూ. 6.50 కోట్లతో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులు త్వరలో పూర్తవుతాయని తెలిపారు. ఇందులో భాగంగా రెండు బిలాండ్లు నిర్మించి పట్టణానికి సుందర రూపు తీసుకొస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మున్సిపల్ ఎన్నికల్లో ఆశీర్వదించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే పట్టణ అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, హౌసింగ్ కార్పొరేషన్ డి ఈ పర్వచారి ఏఈ నవ్య. ఉట్ల వరప్రసాద్ చిలక సతీష్ సాయిరి మహేందర్, గణేష్, అబ్బయ్య గౌడ్, గాజుల రాజమల్లు, శ్రీగిరి శ్రీనివాస్, సిద్ద తిరుపతి, బిరుదు కృష్ణ, పన్నాల రాములు చింతల రాజు దున్నపోతుల రాజయ్య వేగోళపు కరుణాకర్ వలస నీలయ్య అమీర్ శెట్టి తిరుపతి తొర్రికొండ ప్రభాకర్ వేగోళం శంకర్ తోపాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 12న పెద్దపల్లిలో సీఎం కప్--2025 క్రీడాజ్యోతి ర్యాలీ



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జనవరి 10:** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎం కప్--2025 (రెండో ఎడిషన్) కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో టార్చ్ / క్రీడాజ్యోతి ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ ర్యాలీని పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రారంభించనున్నారు. జనవరి 12న ఉదయం 10 గంటలకు పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమయ్యే క్రీడాజ్యోతి ర్యాలీ బస్టాండ్ వరకు సాగనుంది. అనంతరం కమాన్‌పూర్, రామగిరి, మంథని, ముత్తారం, కల్వశ్రీరాంపూర్, ఓదెల, సుల్తానాబాద్ మార్గాలుగా కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ఏసీపీ, రెవెన్యూ అధికారులు, ఆర్డీఓ, ఎంపీడీఓలు, తహసీల్దార్లు తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొననున్నారు. యువతలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించి క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించడమే సీఎం కప్--2025 లక్ష్యమని జిల్లా యువజన & క్రీడల శాఖ అధికారి ఏ. సురేష్ తెలిపారు. ఈ క్రీడాజ్యోతి ర్యాలీకి ప్రజలు, క్రీడాభిమానులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మంత్రుల సభకు పటిష్ట బందోబస్త్

**గోదావరిఖనిలో పోలీసులకు ఏసీపీ రమేష్ దిశానిర్దేశం**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి),: జనవరి 11:** నేడు గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించనున్న మంత్రుల బహిరంగ సభను దృష్టిలో ఉంచుకుని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పటిష్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు. ఈ సభకు ఐటీ శాఖ మంత్రివర్యులు, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బందికి గోదావరిఖని మార్కండేయ కాలనీలోని శ్రీ రాజ్యలక్ష్మి గార్డెన్స్‌లో ఏసీపీ ఎం. రమేష్ సమగ్ర బ్రీఫింగ్ నిర్వహించారు. సభా వేదిక, పబ్లిక్ గ్యాలరీ, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రాకపోకల మార్గాలు, వీఐపీ--పబ్లిక్ వాహనాల పార్కింగ్, హెలిప్యాడ్, భోజనాల ప్రాంతం వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సభ ప్రశాంతంగా సాగేందుకు ప్రతి ఒక్కరూ విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ సూచించారు. భద్రతా లోపాలకు అవకాశం లేకుండా సమన్వయంతో పని చేయాలని పోలీస్ సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఏఆర్ ఏసీపీ ప్రతాప్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు, లింగమూర్తి, మంథని సీఐ బి. రాజు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఆర్‌ఐలు దామోదర్, శ్రీనివాస్, ఎస్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# కవ్వంపల్లి సత్యనారాయణకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



**కరీంనగర్ బ్యూరో, జనవరి 10( ప్రజాజ్యోతి):** టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర చైర్మన్‌గా నియమితులైన అనంతరం తొలిసారి జిల్లాకు విచ్చేసిన మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నీరాజనం పలికాయి. జిల్లా సరిహద్దు బెజ్జంకి నుండి భారీ ర్యాలీతో నగరానికి చేరుకున్న ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. **అంబేద్కర్ విగ్రహానికి నివాళులు:**చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం, కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తదితరులు కవ్వంపల్లిని శాలువాలతో సత్కరించి, గజమాలతో అభినందించారు. అనంతరం కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన నివాళులర్పించారు. **దళితుల ఆత్మగౌరవం కాంగ్రెస్‌తోనే: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.స్వాతంత్రం వచ్చిన నాటి నుండి దళితుల అభ్యున్నతికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని, భూమి లేని పేదలకు పట్టాలు ఇచ్చి ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్‌దేనని గుర్తు చేశారు.దళితుడిని ముఖ్యమంత్రిని చేసినా, కేఆర్ నారాయణన్ ను రాష్ట్రపతిని చేసినా, నేడు మల్లికార్జున ఖర్గే ను ఏఐసీసీ అధ్యక్షునిగా నియమించినా అది కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమైందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కరే దళిత మంత్రి ఉండగా, నేడు రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో నలుగురు కేబినెట్ మంత్రులు,ఒక డిప్యూటీ సీఎం దళిత వర్గం నుండి ఉన్నారని పేర్కొన్నారు.దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణ సమస్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాశ్వత పరిష్కారం చూపి, మాల మాదిగల మధ్య సోదర భావాన్ని నెలకొల్పారని కొనియాడారు. **కవ్వంపల్లి నియామకంపై హర్షం:**మంత్రి పదవి తృటిలో చేజారినప్పటికీ, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ క్రమశిక్షణ, నిజాయితీని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అంతకు మించిన కీలక బాధ్యతను అప్పగించిందని మేడిపల్లి సత్యం తెలిపారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా దళితులు ఐక్యంగా ఉండి, 2028లోనూ కాంగ్రెస్‌ను మళ్ళీ అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ , మాజీ శాసనసభ్యులు కోడూరు సత్యనారాయణ గౌడ్, ఆరెపల్లి మోహన్,నాయకులు ఎండి తాజ్,కొర్వి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, పులి ఆంజనేయులు గౌడ్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కర్రసత్య ప్రసన్న రెడ్డి,పురం రాజేశం, ఎస్ ఎల్ గౌడ్, గోపు మల్లారెడ్డి,కర్ర రాజశేఖర్ తో పాటు బ్లాక్ ,మండల ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుల అనుబంధ సంఘాలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు,రాష్ట్ర ఉ జిల్లా కాంగ్రెస్ ప్రతినిధుల లిజిల్లా కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదకర ప్రాంతాలపై జాయింట్ ఇన్‌స్పెక్షన్

**సుల్తానాబాద్, జనవరి 10: (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండలంలోని ప్రమాదాలకు ఆస్కారం ఉన్న బ్లాక్ స్పాట్ ప్రాంతాలను గుర్తించేందుకు రవాణా శాఖ, పోలీస్ శాఖ మరియు నేషనల్ హైవే (ఎన్‌హెచ్) అధికారులతో కలిసి శనివారం జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. మండలంలోని కట్నపల్లి జంక్షన్‌తో పాటు కాల్వ సమీపంలోని విజయ వెయ్ బ్రిడ్జ్ ప్రాంతాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై అధికారులు అధ్యయనం చేశారు. రహదారి వెడల్పు, మలుపులు, వాహనాల రద్దీ, సూచిక బోర్డుల లేమి, వేగ నియంత్రణ లోపాలు తదితర అంశాలను పరిశీలించి ప్రమాదాలకు గల కారణాలను గుర్తించారు. అవసరమైన చోట ట్రాఫిక్ సూచికలు, స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.భారీ వాహనాల రాకపోకల కారణంగా ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో తక్షణమే భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత



అధికారులను ఆదేశించారు. బ్లాక్ స్పాట్‌గా గుర్తించిన ప్రాంతాలపై సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు పంపి, రహదారి భద్రతా చర్యలను మరింత పటిష్టం చేస్తామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధికారులు, ఎన్‌హెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖనిలో ముగ్గుల పోటీలు

**గోదావరిఖని , జనవరి 10(ప్రజా జ్యోతి):** అభినయ కల్చరల్ ఆర్ట్స్ 43వ కళోత్సవాలను పురస్కరించుకొని రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ లో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు.స్థానిక కోదండ రామాలయం మైదానంలో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలను ఆ డివిజన్ మాజీ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాష్ లు ప్రారంభించారు.మహిళలు ఉత్సాహంగా పాల్గొని వారికి కేటాయించిన స్థలంలో వివిధ రకాల ముగ్గులను వేసి రంగులతో వాటిని అందంగా తీర్చిదిద్దారు.ఆపిల్ కిడ్స్ కరస్పాండెంట్ గాలి సునీత,లయన్స్ క్లబ్ మగువ సెక్రటరీ శశికళ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే సతీమణి మానాలి ఠాకూర్ హాజరై సంక్రాంతి ముగ్గులను అందంగా వేసిన మహిళలను అభినందించారు.ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ పండుగ సాంప్రదాయాలను ఈ తరం వారికి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.అభినయ కల్చరల్ ఆర్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు రేణుకుంట్ల రాజమౌళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్పి సరోజ,కందునూరి రామస్వామి,బొమ్మ ప్రభాకర్ పాల్గొన్నారు.



# ఆర్జీవన్ లో సింగరేణి సేవా భవన్ ప్రారంభం



**గోదావరిఖని , జనవరి 10(ప్రజా జ్యోతి):** సింగరేణి యాజమాన్యం సేవా భవన్ ను ప్రారంభించింది.గోదావరిఖని సి.యస్.పి కాలని వారంత సంత వద్ద జరిగిన కార్యక్రమానికి సింగరేణి సేవా అధ్యక్షురాలు ఎల్.మాలతీ సూర్యనారాయణ హాజరై డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ కే.విజయ వెంకటేశ్వర్లు,డైరెక్టర్ ఇఅండ్ఎం ఎం.పద్మ తిరుమలరావు,రెస్క్యు జియం సతీమణి వాణి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి నూతనంగా ఏర్పాటు చేసిన సింగరేణి సేవా భవన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా సింగరేణి సేవ అధ్యక్షురాలు ఎల్.మాలతీ మాట్లాడుతూ సేవ సమితి ద్వారా అందరికి మంచి అవకాశాలు లభించాలని,మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని సూచించారు.ఈ అవకాశాన్ని అందరు ఉపయోగించుకోవాలని కోరారు.ఖర్చుకు వెనకాడకుండా సింగరేణి పెద్ద ఎత్తున వృత్తి శిక్షణ కేంద్రాలు నెలకొల్పుతుందన్నారు.సింగరేణి సేవా భవన్ విద్యార్థుల చదువును దృష్టిలో పెట్టుకొని సింగరేణి హైస్కూల్ కు ఇచ్చామని,గతంలో ఉన్నదానికి కంటే మరింతగా ఉన్నంతగా ఎ.12 క్వార్టర్ ను మరమత్తులు చేసి సి.యస్.పి కాలని వద్ద ఏర్పాటు చేశామన్నారు.సింగరేణి సేవా భవన్ ను నిరుద్యోగ యువతులు,మహిళలకు జీవనోపాధి కల్పించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఆర్జీ1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యస్.ఓ టు జియం కె.చంద్ర శేఖర్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,అధికారుల సంఘం ప్రతినిధి పేరుమాళ్ళ శ్రీనివాస్,సేవ కో అర్డినేటింగ్ అధికారి హన్మంతరావు,సినియర్ పివో శ్రావణ్ కుమార్,నీరజ కిరణ్ రాజ్ కుమార్ సి.యంవో కార్పోరేట్,ఆర్జీ1 సేవా సెక్రటరి బీనాసింగ్,ఆర్జీ1 లేడిస్ క్లబ్ సెక్రటరి శిరీష,సేవా జాయింట్ సెక్రటరి రజిత,స్పోర్ట్స్ సూపర్ వైజర్ హెచ్ రమేష్,సేవ కో ఆర్డినేటర్ మేడి తిరుపతి పాల్గొన్నారు.

# పతంగి లకు చైనా మాంజం దారం వాడొద్దు

## డి.ఎస్.పి నాగేంద్ర చారి..



**ఎల్లారెడ్డిపేట జనవరి 10 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో లో సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగను యువత ,పెద్దలు చిన్న, అందరూ సంతోషంగా గడుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేస్తూ యువత చైనా మాంజం దారాన్ని పతంగులను వాడొద్దని దాని వలన పక్షలకు ,జంతువులకు, మోటర్ వాహనాలపై వెళ్లే వారి గొంతు కోసుకొని ప్రమాదాలు జరుగుతున్నాయి. అభం శుభం తెలియని పక్షలు కాళ్లకు మాంజ దారం చుట్టుకుని ప్రాణాపాయము జరుగుతున్నాయి అంతేగాక ద్విచక్ర వాహనం పైన వెళ్లే వారి కి గొంతు కోసుకొని ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టి ఈ చైనా మాంజ ధారాన్ని అమ్మిన చో తీవ్ర పరిణామాలు ఉంటాయి .రేపట్నుంచి సిరిసిల్ల లో స్పెషల్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని డిఎస్పి తెలిపారు .ఒకవేళ అమ్మిన కేసులు నమోదు చేస్తామని దుకాణపు యజమానిలను హెచ్చరించారు .విలేకరుల సమావేశంలో ఎస్సై ,సీఐ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# మాతృమూర్తులకు రంగవల్లుల పోటీలు

### సాయి మణికంఠ స్కూల్ సంక్రాంతి సంబరాలు






**ధర్మారం,జనవరి10(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలంలోని సాయి మణికంఠ మోడ్రన్ హైస్కూల్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ సంబరాలలో భాగంగా పాఠశాలలో విద్యార్థుల మాతృమూర్తులకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. రంగవల్లుల పోటీలలో మాతృమూర్తులు ఒకరినొకరు పోటీపడుతూ తెలంగాణ సాంస్కృతి అద్దం పట్టేలా రకరకాల రంగులతో సాంప్రదాయమైన రంగవల్లులు వేశారు.రంగవల్లులు అద్భుతంగా వేసిన మాతృమూర్తులకు పాఠశాల కరస్పాండెంట్ జైన సురేష్, మేనేజింగ్‌డైరెక్టర్‌జైనరమాదేవిబహుమతులుఅందజేశారు. ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చామనపల్లిలో ప్రజా బాట కార్యక్రమం




**ధర్మారం,జనవరి10(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండల చామనపల్లి గ్రామంలో క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ప్రజాబాట కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజా బాట కార్యక్రమానికి పెద్దపల్లి డి.ఇ. సిహెచ్ రాజా బ్రహ్మాచారి,ఏ.డి. ఠాగూర్ విజయ గోపాల్ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు చామనపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి అన్ని వార్డులను తిరిగి లూజ్ లైన్ విద్యుత్ స్తంభాలు,నూతన విద్యుత్ స్తంభాలు సమస్యలు గుర్తించారు.ఏఈ మహిపాల్ రెడ్డి ఖిలవనపర్తి సెక్షన్ సిబ్బంది తో సర్వే నిర్వహించారు.విద్యుత్ సమస్యలను మంత్రి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి విద్యుత్ శాఖ ద్వారా పరిష్కరిస్తామని డి.ఇ సిహెచ్ రాజ బ్రహ్మాచారి తెలిపారు. అనంతరం విద్యుత్ అధికారులను సర్పంచ్ వేల్పుల రేవతి నాగరాజు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తీగుల్ల కవిత సతీష్ రెడ్డి,వార్డు సభ్యులు,బుసరాజుల శ్రీను,మందపల్లి సాయిరాం,రాపెల్లి శ్రీకాంత్,బేధగం హరిక అంజి,నిట్టు లక్ష్మ రాయలింగు,దాసరి సాగర్,పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పై సర్పంచ్‌లతో ముఖాముఖి



**జమ్మికుంట, జనవరి10 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలంలో శాంతి భద్రతలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో నూతన సర్పంచ్, ఉపసర్పంచ్ లతో ముఖాముఖి ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మి నారాయణ, తహశీల్దార్ రాజమల్లు హాజరై మాట్లాడుతూ.. గ్రామాల్లో రోడ్డు భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల నియంత్రణ పై సర్పంచ్ ల పర్యవేక్షణ ముఖ్యమని తెలిపారు. గ్రామాల్లో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించాలని సర్పంచులకు సూచనలు చేశారు. నూతన సర్పంచులు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతూ ఆదర్శంగా నిల్వాలని కోరారు. అనంతరం నూతన సర్పంచ్, ఉపసర్పంచ్ లను సన్మానించారు

# కన్నాల గ్రామ అభివృద్ధికి సహకరించండి

### - ఆర్జీ-3 జీఎం కు సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ వినతి



**మంథని, జనవరి 10 (ప్రజాజ్యోతి):** సింగరేణి ప్రభావిత ప్రాంతమైన తమ గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని ఆర్జీ-3 జీఎం గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సుంకర మధుసూదన్ ను కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్యయాదవ్ శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు కన్నాల గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్యయాదవ్ సుంకర మధుసూదన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం కన్నాల గ్రామ సమస్యలను జీఎంకు వినతి పత్రం సర్పంచ్ అందజేశారు. గ్రామంలో సమస్యలను జీఎం దృష్టికి తీసుకువెళ్లడంతో సానుకూలంగా స్పందించి పరిష్కారానికి హామీ ఇచ్చినట్లు సర్పంచ్ గట్టయ్య యాదవ్ తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ మంగ దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు

### ధర్మారం తహసిల్దార్ దురిశెట్టి శ్రీనివాస్



**ధర్మారం,జనవరి 10(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలంలో ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ డి.శ్రీనివాస్ హెచ్చరించారు. ధర్మారం మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ భూములను కబ్జా చేసి నిర్మించిన అక్రమ కట్టడాలను శనివారం రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని సర్వే నంబర్ 298లో యంశాని మహేష్ కు రైస్ మిల్లు ఉన్నది. దాని ప్రక్కన ఉన్న సర్వేనెంబర్ 297లో మూడు గుంటలు ప్రభుత్వ భూమి లో అక్రమ కట్టడాలు నిర్మించారు.అధికారులతో పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి అక్రమ కట్టడాలను కూల్చివేశామన్నారు. ప్రభుత్వం భూములు ఆక్రమణకు గురికాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ డి.ఇ కుమార్, ఎస్సై ఏం. ప్రవీణ్ కుమార్, ఆర్.ఐ. నవీన్ రావు, ధర్మారం కార్యదర్శి కుడిక్యాల రవి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# శివాలయం లో బీజేపీ శ్రేణుల పూజలు



**తిమ్మాపూర్ జనవరి 10( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామం శివాలయం ఆలయంలోని శివలింగానికి అర్చకులు ఉరుమల్ల కిరణ్ శర్మ మంత్రోచ్చారణల మధ్య శనివారం అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభారత దేశ సాంస్కృతిక చిహ్నం సోమనాథ్ మందిరంపై అనాగరిక దండయాత్ర జరిగి 1000 ఏళ్ల సందర్భంగా అట్టి విచారక ఘటన ను గుర్తు చేసుకుంటూ దేశమంతా శివాలయాల్లో అభిషేకాలు చేయాలని బీజేపీ జాతీయ, రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు శివాలయం లో పూజలు నిర్వహించినట్లు తెలిపారు.భక్తులకు ఎల్లవేళలా సోమనాథ్ ఆలయ పునర్ నిర్మాణపనులను అభివృద్ధి చేసేలా ప్రధాని నరేంద్ర మోదీ కంకణబద్ధులై ఉండటంపై దేశ ప్రజలు హర్షం చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్థానిక బీజేపీ నాయకులు దుర్సెట్టి రమేష్, వేల్పుల ఓదయ్య, కోతి రాజు, సుద్దాల సతీష్ తదితరులు పూజల్లో పాల్గొన్నారు.

# జమ్మికుంట లో సీఎం కప్ 2026 టార్చ్ ర్యాలీ

## విద్యార్థులు, యువత క్రీడల్లో పాల్గొనాలి

**జమ్మికుంట, జనవరి10( ప్రజాజ్యోతి ):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 2వ సీఎం కప్ టోర్నమెంట్ సన్నాహక కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న టార్చ్ ర్యాలీ శనివారం జమ్మికుంట మండలానికి చేరుకుంది. జమ్మికుంట పట్టణంలో డిగ్రీ కళాశాల మైదానం నుండి టార్చ్ ర్యాలీ నిర్వహించారు. కరీంనగర్ జిల్లా పేట సంఘం అధ్యక్షులు బాబు శ్రీనివాస్, పేట సంఘం సెక్రటరీ ఆడేపు శ్రీనివాస్ టార్చ్ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ శ్రీలత మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, రూరల్ టు గ్లోబల్, అనే నిదానంతో ప్రతి గ్రామం నుంచి క్రీడాకారులను తయారు చేసే విధంగా కార్యక్రమం రూపొందించారని, ఇందులో విద్యార్థులు, యువత భాగం అవ్వాలని, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని, మంచి దేహదారుధ్యాన్ని రూపొందించుకోవాలని, క్రీడల్లో రాణించి మన



గ్రామానికి, మండలానికి, జిల్లాకి, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్,ఎస్ జి ఎఫ్ సెక్రటరీ శ్రీలత ,పిటి భగత్, తదితర వ్యాయామా ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# బొప్పాపూర్ దొంగలను పట్టుకున్న ఎల్లారెడ్డిపేట పోలీసులు

## డీఎస్పీ నాగేంద్ర చారి వెల్లడి

**. ఎల్లారెడ్డిపేట జనవరి 10 (ప్రజా జ్యోతి )॰:** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం సాయంత్రం విలేకరుల సమావేశంలో బొప్పాపూర్ లో జరిగిన దొంగతనం పాల్గొన్న ప్రొఫెషనల్ దొంగలను పట్టుకున్నట్టు డిఎస్పి నాగేంద్ర చారి విలేకరులకు తెలిపారు. దొంగలు మరాఠీ రాజేష్ వెంకటాపూర్ ఇతను ఇప్పటివరకు 22 కేసుల్లో నిందితుడిగా పాల్గొన్నారు. కొడకాశి నగేష్ 12 కేసులు మూడు గంజాయి కేసులు లో నిందితుడు. బొంత శేఖర్ గజ్వేల్లి ఇతనిపై 34 కేసులు ఉన్నాయి. ఆడపు రవికుమార్ ఇతనిపై 40 కేసులు ఉన్నట్టు పోలీసులు తెలిపారు. వీరు వద్ద నుండి 13 వేల రూపాయలు, మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. దొంగలను పట్టుకున్న పోలీసులకు ఎస్పీ రివార్డు ప్రకటించాడు



సిబ్బందికి అందజేసినట్టు డీఎస్పీ తెలియజేశారు .ఎల్లారెడ్డిపేట ఎస్సై ,సిఐ శ్రీనివాస్ గౌడ్ ,పోలీస్ సిబ్బంది శాఖ చక్యంగా దొంగనా పట్టుకున్నందుకు వారిని అభినందించారు.

# పాత కార్యాలయ భవనాలే మూత్ర శాలలు

**వేములవాడ,జనవరి, 10: ప్రజాజ్యోతి.** వేములవాడ మండల పరిషత్ కార్యాలయల ఆవరణలో శిథిలావస్థకు చేరిన పాత కార్యాలయల భవనాలు మూత్ర శాలలుగా మారాయి. ఈ ప్రాంతంలో మూత్రశాలలు లేకపోవడంతో వివిధ పనులు కొరకు వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చేవారు, ఉదయం, సాయంత్రం, మునిసిపల్ పార్క్ కు వచ్చేవారు నిరూపయోగముగా మారిన ఆ భవనాల పరిసరాలలో మూత్ర విసర్జన చేస్తున్నారు.అధికారులు స్పందించి వెంటనే మూత్ర శాలలు ఏర్పాటు చేయాలి కోరుచున్నారు.



# మాలల అభ్యున్నతికి కృషి మాల సంక్షమ సంఘం

## అధ్యక్షులు,గుమ్మడి .లక్ష్మ నారాయణ.ఉపాధ్యక్షులు మన్నె రమేష్,

**ఎండపల్లి,జనవరి 10,(ప్రజా జ్యోతి** మాలల అభ్యున్నతికి సంఘ సభ్యులతో కలిసి కృషి చేస్తామని నూతన మాల సంక్షమ సంఘం అధ్యక్షుడు గుమ్మడి లక్ష్మ నారాయణ ,ఉపాధ్యక్షులు మన్నె రమేష్ తెలిపారు,జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో మాల సంక్షమ సంఘం సభ్యుల సమక్షంలో మాల సంక్షమ సంఘం నూతన అధ్యక్షుడు గా గుమ్మడి లక్ష్మనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అలాగే





ఉపాధ్యక్షుడు గా మన్నే రమేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పై నమ్మకంతో మమ్మల్ని మాల కుల సంక్షమ సంఘం అధ్యక్ష,,ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు ,మాల సంక్షమ సంఘం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల సంక్షమ సంఘం సభ్యులు పాల్గొన్నారు,

# మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**తిమ్మాపూర్ జనవరి 10 ( ప్రజాజ్యోతి )॰**కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్



మండలం మల్లాపూర్ గ్రామనికి చెందిన మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా పుప్పాల రాములు, ఉపాధ్యక్షులుగా బోనాల రాజు, కోశాధికారిగా మార్కొండ అనిల్, కార్యదర్శిగా పుల్లెల సంపత్, డైరెక్టర్లుగా పుప్పాల శ్రీనివాస్, హరి సంపత్, చెట్టి మునేందర్, బోనాల వీరస్వామి, పొనుగంటి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల ప్రీమియర్ లీగ్ సీజన్ 6

## మొదటి మ్యాచ్ లో అజార్ భాయ్ లయన్స్ జట్టు ఘన విజయం






**కోరుట్ల, జనవరి 10 ప్రజాజ్యోతి॰**కోరుట్ల పట్టణంలో శనివారం ప్రారంభమైన కోరుట్ల ప్రీమియర్ లీగ్ సీజన్ 6 లో అజార్ భాయ్ లయన్స్ జట్టు విజయం సాధించి టోర్నమెంట్‌లో శుభారంభం చేసింది. ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను సంక్షమ శాఖ మంత్రి అల్లూరి లక్ష్మణ్ ప్రారంభించారు.సీజన్ 6 లో తొలి మ్యాచ్‌గా అజార్ భాయ్ లయన్స్ వర్సెస్ ఎఫ్.డి ఛాలెంజర్స్ జట్ల మధ్య ఉత్కంఠభరితమైన పోరు జరిగింది. టాస్ గెలిచిన ఎఫ్.డి ఛాలెంజర్స్ జట్టు ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. అజార్ భాయ్ లయన్స్ జట్టు బ్యాటింగ్‌కు దిగిది నిర్ణీత ఓవర్లలో 98 పరుగుల లక్ష్యన్ని ఎఫ్.డి ఛాలెంజర్స్‌కు నిర్ధారించింది.లక్ష్య ఛేదనకు దిగిన ఎఫ్.డి ఛాలెంజర్స్ జట్టు ప్రారంభంలో మంచి ఆటతీరును కనబరిచినా, అజార్ భాయ్ లయన్స్ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌కు తట్టుకోలేకపోయింది. కేవలం తొమ్మిది ఓవర్లలోనే 54 పరుగులు మాత్రమే చేసి మొత్తం 10 వికెట్లు కోల్పోయింది.దీంతో అజార్ భాయ్ లయన్స్ జట్టు 44 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలి మ్యాచ్ నుంచే ప్రభావవంతమైన ఆటతీరుతో విజయం సాధించడం ద్వారా టోర్నమెంట్‌లో బలమైన ఎంట్రీ ఇచ్చింది.ఈ మ్యాచ్‌ను వీక్షంచేందుకు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు హాజరై ఆటగాళ్లను ఉత్సాహపరిచారు..

# ఓసి సింహాగర్జనను సక్సెస్ చేయాలి

## ఓసి జేపసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి పిలుపు

**బుగ్గారం,జనవరి 10(ప్రజాజ్యోతి):** వరంగల్‌లో ఆదివారం నిర్వహించనున్న ఓసిల సింహాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఓసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల జిల్లా కన్వీనర్ మహంకాళి రాజన్న పిలుపునిచ్చారు.శనివారం బుగ్గారంలో వారు మాట్లాడుతూ, ఓసిల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రెడ్డి, వైశ్య, వెలమ, బ్రాహ్మణ, కమ్మ, మార్వాడి తదితర కులాలకు చెందిన కుటుంబ సభ్యులంతా ఐక్యతతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. అందరూ కలిసి ఉద్యమిస్తేనే హక్కులు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా, ఆదివారం జరిగే సభకు జగిత్యాల జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో ఓసి కుటుంబ సభ్యులు తరలిరావాలని కిషన్ రెడ్డి, రాజన్నలు విజ్ఞప్తి చేశారు.

# సంక్రాంతి పండగకు ముందు జాగ్రత్తలు తప్పనిసరి

## దొంగతనాల నివారణకు బుగ్గారం పోలీసుల సూచనలు

**బుగ్గారం,జనవరి 10 (ప్రజాజ్యోతి):** సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు స్వగ్రామాలకు, బంధువుల ఇళ్లకు వెళ్లే సందర్భంలో ఇళ్లు ఖాళీగా ఉండటంతో దొంగతనాలు జరిగే అవకాశం ఉందని బుగ్గారం పోలీసులు హెచ్చరించారు. ప్రజల ఆస్తి భద్రత దృష్ట్యా పండుగకు వెళ్లే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సబ్ ఇన్స్పెక్టర్ జి. సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటి తలుపులు, కిటికీలు, వెంటిలేటర్లు అన్నీ సరిగా తాళాలు వేసి ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని, నగదు, బంగారం వంటి విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచాలని సూచించారు. అలాగే, నమ్మకమైన పొరుగువారికి లేదా బంధువులకు ప్రయాణ వివరాలు తెలియజేసి, ఇంటిని గమనించమని కోరడం మంచిదన్నారు.రాత్రి సమయంలో ఇంట్లో వెలుతురు ఉండేలా లైట్ల ఏర్పాటు చేయాలని, సీసీటీవీ




కెమెరాలు, అలారం వ్యవస్థలు ఉంటే అవి సక్రమంగా పనిచేస్తున్నాయో పరిశీలించుకోవాలని తెలిపారు. ఇంటి నుంచి వెళ్లిన విషయాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయకూడదని, పనివాళ్ల వివరాలను సరిగా ధృవీకరించుకోవాలని సూచించారు.ఎక్కువ రోజులు ఇంట్లో లేకపోతే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వడం ద్వారా మరింత భద్రత కలుగుతుందన్నారు. వెనుక తలుపులు, టెర్రస్ మార్గాలు వంటి ప్రదేశాలను ప్రత్యేకంగా పరిశీలించి తాళాలు వేయాలని, వాహనాలను సురక్షితమైన ప్రదేశాల్లో ఉంచాలని తెలిపారు.ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల సహకారంతోనే సంక్రాంతి పండుగను సురక్షితంగా, ప్రశాంతంగా జరుపుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

# విలేఖరుల సంక్షేమమే ప్రధాన ఎజెండా

## --టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాస రావు

**జగిత్యాల టౌన్, జనవరి 10,ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల టియుడబ్ల్యూజే ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ లో జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస రావు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలేఖరుల సంక్షమమే ప్రధాన ఎజెండాగా



కుటుంబ సభ్యులకోసం హెల్త్ క్యాంపును ఏర్పాటు చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. అందరు సహకరిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు.నూతన సభ్యత్వాలు త్వరగా పూర్తి చేసుకుంటే భీమా కంపెనీతో మాట్లాడి ప్రతి సభ్యునికి భీమా

పని చేస్తామని అన్నారు అలాగే గత సమావేశాల్లో చర్చించిన పలు సమస్యలు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. కార్యవర్గ సభ్యులందరూ సమిష్టిగా కృషి చేసి యూనియన్ బలోపేతానికి సహకరించాలన్నారు జిల్లాలో ప్రతి సభ్యుడికి ఐడి కార్డులు ఇవ్వడంలో కొంత వరకు జాప్యం జరిగిందన్నారు.జిల్లాలో నూతన సభ్యత్వాలు వేగవంతంగా పూర్తి చేసిన తర్వాత ఐడి కార్డులు అందజేస్తామని వివరించారు. నూతన సభ్యత్వాలు మెట్పల్లి, రాయికల్, జగిత్యాల నుండి మాత్రమే వచ్చాయని మిగతా మండలాల నుండి కూడా అర్హత గల ప్రతి జర్నలిస్ట్ కు సభ్యత్వం ఇప్పించే విధంగా చూడాల్సిన బాధ్యత కార్యవర్గ సభ్యులందరిపై ఉందని అభిప్రాయపడ్డారు.నూతన కార్యవర్గం ఎన్నికై 6 నెలలు గడుస్తున్నా ఇంకా కొన్ని మండలాల్లో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించలేకపోయామన్నారు. ఇక నుండి వారానికి ఒక మండలంలో పర్యటించి అక్కడి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.యూనియన్ లో ప్రాతినిత్యం లేని మండలాల నుండి జిల్లా కమిటీలో, అనుబంధ కమిటీల్లో తీసుకుని యూనియన్ ను మరింత పటిష్ట పరుస్తామన్నారు.కొన్ని మండలాల ప్రెస్ క్లబ్ లో సమన్వయ లోపంతో చిన్నచిన్న విబేధాలు ఉన్నాయని జిల్లా నుండి వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లాలోని జర్నలిస్టు వర్తింపజేయనున్నట్టు చెప్పారు. అలాగే గడువు ముగిసిన మండలాల ప్రెస్ క్లబ్ లకు ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఇతర యూనియన్ వారు మన యూనియన్ కు వస్తే వారికి సభ్యత్వం కల్పిస్తామన్నారు. అనంతరం ఎంఐఎం జిల్లా అధ్యక్షునిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన లియాఖత్ అలీ మొహసిన్ టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సన్మానించి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడుతూ ఎంఐఎం పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి సహకరించాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలు ఎంఐఎం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ దృష్టికి తీసుకువెళ్లి సిఎం ద్వారా పరిష్కారం అయ్యేలా చూడాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగుల గోపాల్ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరి కృష్ణ, హైదర్ అలీ, అల్లే రాము, కోశాధికారి సిరిసిల్ల వేణు గోపాల్, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్ర శేఖర్, కోరేపు రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు మధు సుధన్,రాజేష్,రఘుపతి రెడ్డి, రాజిరెడ్డి,సాకేత,పవిత్ర,కాజా జమీర్ అలీ,శమ్ము గౌస్,సాజిద్, మనోజ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ నిత్యం ప్రజల పక్షం 'ప్రజాజ్యోతి దిన పత్రిక

## క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల ప్రతినిధి,జనవరి10,(ప్రజాజ్యోతి).** జగిత్యాల జిల్లా కేంద్రంలోని మెడికల్ గెస్ట్ హౌస్ లో ప్రజాజ్యోతి దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను రాష్ట్ర సాంఘిక సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, తాజా మాజీ మున్సిపల్ ఛైర్మన్ అడువాల జ్యోతి,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ..సమాజంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి



తీసుకురావడంలో ప్రజాజ్యోతి పత్రికఎప్పుడూ ముందుంటుందని కొనియాడారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ, విలువలతో కూడిన జర్నలిజం అందిస్తున్న ప్రజాజ్యోతి యాజమాన్యానికి, సిబ్బందికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్, వివిధ మండలాల రిపోర్టర్స్, స్థానికనాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చైనా మాంజాపై ఉక్కుపాదం

## విక్రయాలు,వినియోగంపై కఠిన చర్యలు తప్పవు

### కోరుట్ల ఎస్సై చిరంజీవి హెచ్చరిక




**కోరుట్ల,జనవరి 10 ప్రజాజ్యోతి:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గాలిపటాల ఎగరేత పేరుతో నిషేధిత చైనా మాంజా నైలాన్ దారంతో తయారైన మంజా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో, విక్రయాలు మరియు వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని కోరుట్ల ఎస్సై చిరంజీవి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ..సంక్రాంతి పండుగను ప్రజలు శాంతియుతంగా, ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతోనే ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అయితే చైనా మాంజా వాడకం వల్ల ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రత్యేకించిద్విచక్ర వాహనదారులకు గొంతు కోత గాయాలు,చిన్నారులకు ప్రాణాపాయం,పక్షులు తీవ్రంగా గాయపడటం లేదా మృతి చెందడం వంటి ఘటనలు ఇటీవల కాలంలో పెరుగుతున్నాయని పేర్కొన్నారు.ఇలాంటి ప్రమాదకర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చైనా మాంజాపై పూర్తి నిషేధం విధించిందని గుర్తు చేశారు.నిషేధిత చైనా మాంజానువిక్రయించినా,నిల్వ చేసినా,రవాణా చేసినా, వినియోగించినా సంబంధిత వ్యక్తులపై కఠిన క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై చిరంజీవి స్పష్టం చేశారు. ప్రజల ప్రాణభద్రతే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి సడలింపులు ఉండవని ఆయన హెచ్చరించారు.పండుగ వేళ తల్లిదండ్రులు తమ పిల్లలను సురక్షితమైన కాటన్ మాంజా మాత్రమే వినియోగించాలని ఎస్సై చిరంజీవి సూచించారు. యువత కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రమాదకర ఆటలకు దూరంగా ఉండాలని కోరారు.చైనా మాంజా వాడకం వల్ల ఏదైనా సమాచారం తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, ప్రజల సహకారంతోనే ప్రమాదాలను అరికట్టగలమని ఎస్సై చిరంజీవి తెలిపారు.

# కోరుట్లలో నాగ్ స్ట్రైకర్స్ జెర్సీ ఆవిష్కరణ

**కోరుట్ల, జనవరి 10 ప్రజాజ్యోతి:** కోరుట్ల పట్టణంలోని వేములవాడ రోడ్డులో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో కోరుట్ల ప్రీమియం లీగ్ నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా నాగ్ స్ట్రైకర్ టీమ్ జెర్సీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ కౌన్సిలర్ మడవేని నరేష్, బీజేపీ కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపెల్లి సాగర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని జెర్సీని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, యువతను క్రీడల వైపు ప్రోత్సహించడంలో ఇలాంటి టోర్నమెంట్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని, క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాగ్ స్ట్రైకర్స్ టీమ్ ఓనర్ పుప్పాల నాగరాజు, టీమ్ కెప్టెన్ పుదారి మహేష్తో పాటు జట్టు సభ్యులు పాల్గొన్నారు. టోర్నమెంట్‌లో నాగ్ స్ట్రైకర్స్ జట్టు విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు.



# కోరుట్ల ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ 6 ప్రారంభం

**ముఖ్య అతిథిగా సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**






**కోరుట్ల, జనవరి 10(ప్రజాజ్యోతి):** కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రీస్తు శేషులు స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు జ్ఞాపకార్థంగా నిర్వహిస్తున్న కోరుట్ల ప్రీమియర్ క్రికెట్ లీగ్ 2026 సీజన్ 6 టోర్నమెంట్‌ను తెలంగాణ రాష్ట్ర సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం. సంజయ్ కుమార్, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి శేఖర్ రావు, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలంటే క్రీడలే సరైన మార్గమని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, సమన్వయం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. కోరుట్ల ప్రీమియర్ క్రికెట్ లీగ్ వంటి టోర్నమెంట్లు గ్రామీణ స్థాయి క్రీడా ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుకు సాగాలని సూచిస్తూ, క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కోరుట్ల,జగిత్యాల క్రీడాకారుల సౌకర్యార్థం క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి కృషి చేస్తామని, ఇటీవల కోరుట్ల క్రీడా మైదానానికి ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని, త్వరలోనే నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపడతామని మంత్రి తెలిపారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం. సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి




క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జువ్వాడి బ్రదర్స్ క్రీడల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం కోసం 10 ఎకరాల స్థలాన్ని చూపించడం జరిగిందని, దానిని మంజూరు చేయించి అభివృద్ధి చేయాలని మంత్రిని కోరారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు అభినందనీయమన్నారు. జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాను డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు ఎస్పీ అశోక్ కుమార్ నేతృత్వంలో పోలీసులు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు కోరుట్ల అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. క్రీడా మైదానం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరగా, సానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఐపీఎల్‌కు ఎంపికైన అమన్ కుమార్‌ను స్ఫూర్తిగా తీసుకొని స్థానిక క్రీడాకారులు ముందుకు రావాలని సూచించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య మాట్లాడుతూ క్రీడలతో ఉత్సాహం, శారీరక దృఢత్వం పెరిగి స్నేహభావం బలపడుతుందని అన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ యువత క్రీడల వైపు మొగ్గు చూపి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ కేసులతో జీవితాలు నాశనం అవుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి డివిజన్ పోలీస్ అధికారి రాములు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్, స్థానిక కౌన్సిలర్ జిందం లక్ష్మనారాయణ, కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, క్రీడా నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## శోకసంద్రంలో ఉన్న కుటుంబాలకు,అండగా జై భీమ్ సేవ సమితి సేవలు

**జై భీమ్ సేవా సమితికి వెల్లువెత్తుతున్న అభినందనలు**



**ఎండపల్లి, జనవరి 10, (ప్రజా జ్యోతి):** శోకసంద్రంలో ఉన్న కుటుంబాలకు,అండగా జై భీమ్ సేవ సమితి సేవలు పలువురికి ఆదర్శంగా, నిలుస్తున్నారు, ఎండపల్లి మండల కేంద్రంలోని జై భీమ్ సేవ సమితి ఎస్సీ కాలనీలో శోకసంద్రంలో ఉన్న కుటుంబాలకు అండగా ఉంటూ, కాలనీలో ఎవరైనా మృతి చెందిన సందర్భంలో బాధిత కుటుంబాలకు అంత్యక్రియలు, దిన కర్మలు,తదితర సంప్రదాయ కార్యక్రమాల నిర్వహణలో సభ్యులు సహకారం అందిస్తున్నారు. శోక సంద్రంలో ఉన్నా, కుటుంబాలకు ధైర్యం, భరోసా కల్పించడమే లక్ష్యంగా ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని సమితి సభ్యులు తెలిపారు. కాగా మానవత్వాన్ని చాటుతున్న జై భీమ్ సేవా సమితి చేస్తున్న సేవలకు పలువురు నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి,

## చైనా మాంజా విక్రయించిన వినియోగించిన కఠిన చర్యలు

**- ఎస్ఐ నవీన్ కుమార్**




**కథలాపూర్, జనవరి 10(ప్రజాజ్యోతి):** చైనా మాంజా విక్రయించిన.. వినియోగించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నవీన్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ వేడుకలు సమీపిస్తున్న సందర్భంగా ప్రశాంత వాతావరణంలో వేడుకలను జరుపుకోవాలని గాలిపటాలను చైనా మంజా (నైలాన్ దారంతో తయారైన మంజా) వినియోగం వల్ల ప్రజల ప్రాణాలకు తీవ్ర ప్రమాదం ఏర్పడుతోందని అన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, పక్షలు, చిన్నారులకు చైనా మంజా కారణంగా గాయాలు, ప్రాణనష్టం జరుగుతున్న ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు. నిషేధం ఉన్న చైనా మాంజాను ఎవరైనా విక్రయించినా, నిల్వ చేసినా, రవాణా చేసినా వారిపై కేసులు నమోదు చేస్తామని ప్రజల భద్రతే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఎలాంటి సడలింపులు ఉండవని ఈ సందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు.

## సర్పంచ్ పాలకవర్గానికి ఘన సన్మానం



**కథలాపూర్, జనవరి 10(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని తకళ్ళపెల్లి పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన నూతన పంచాయతీ పాలకవర్గాన్ని మైనార్టీ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం గ్రామంలోని మైనార్టీ సంఘం భవనంలో నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ రాజగంగారం మాట్లాడుతూ గ్రామాభివృద్ధే తమ లక్ష్యమని, ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రజల నమ్మకానికి తగిన విధంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసాడి గంగాధర్, వార్డు మెంబర్లు లింగం గౌడ్, మొహమ్మద్ ఇర్ఫాన్, మైనార్టీ కమ్యూనిటీ సభ్యులు ముజీబ్, ముబీన్, రాహుఫ్, అంజీద్, చంద్, సలీం, షాఫీ, మదర్,హుసేన్ మియా, ఇస్మాయిల్, సాజీద్, మొఖిద్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## వసంత పంచమి కరపత్రిక ఆవిష్కరణ

**జగిత్యాల టౌన్, జనవరి 10,ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణ సమీపంలో జగిత్యాల అర్బన్ కాలనిలోని గుట్టపై సరస్వతి నగర్ లో వేంచేసి ఉన్న చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి ఆలయంలో 2026 జనవరి 23 శుక్రవారం రోజున జరిగే వసంత పంచమి వేడుకల సందర్భంగా ఆలయంలో ఆలయ కమిటీ వారిచే కరపత్రిక ఆవిష్కరించారు. తదుపరి అలయకమిటి వారు మాట్లాడుతూ వసంత పంచమి శుక్రవారం రోజున ఉదయం అమ్మవారికి అభిషేకం, హెూమము, అక్షరాభ్యాసం లు,అన్నప్రాసన కార్యక్రమంలు జరుపబడును కావున ఆలయంలో జరిగే ఉత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనవాలిసిందిగా కమిటీ సభ్యులు కోరారు.



# గోల్డెన్ విజన్ మోడల్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు






**జగిత్యాల టౌన్, జనవరి 10,ప్రజాజ్యోతిః** జగిత్యాల పట్టణం చిలక వాడలో గల గోల్డెన్ విజన్ మోడల్ స్కూల్‌లో ముందస్తుగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో పాల్గొని పండుగ సందడిని సృష్టించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ తాటిపాముల శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ భారతీయ సంస్కృతి, రైతుల ప్రాముఖ్యతను చాటిచెప్పే మహత్తర పండుగ అని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, ఐక్యత, ఆనందాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. అలాగే గాలిపటాలు ఎగరేసేటప్పుడు విద్యార్థులు తప్పనిసరిగా భద్రతా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, నైలాన్ లేదా చైనా మాంజా వాడకూడదని, పక్షులు, మనుషులకు హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ ముందస్తు సంక్రాంతి సంబరాలను విజయవంతం చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బందిని కరస్పాండెంట్ అభినందిస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామంలో అన్ని వాడలో పరిశుభ్రంగా ఉంచాలి

**కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్**



**కొడకండ్ల, జనవరి 10 (ప్రజాజ్యోతి) :** గ్రామంలో అన్ని వాడలు పరిశుభ్రంగా ఉంచాలని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ శనివారం అన్నారు. గ్రామంలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ద్వారా అన్ని వాడల్లో పరిశు ధ్య పనులను డ్రైనేజీ లను శుభ్రం చేసే పనులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చాలా రోజులుగా గ్రామంలో పనులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని పూర్తి చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే పనులు చేపడుతున్నట్లు వివరించారు. వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్ , త్రాగునీరు, లీకేజీ పనులు కరెంట్ సరఫరా పనులు మరమత్తులు ప్రణాళిక బద్ధంగా చేస్తున్నట్లు అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ షన్న, డైరెక్టర్ బత్తుల వెంకన్న, వార్డ్ సభ్యులు అందే సైదులు, కోట రాజు, అందే అరుణ్, సరోజన, పద్మ, సాయి, వెంకన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అసంపూర్తి భవనం పూర్తి




**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 10 (ప్రజాజ్యోతి) :** ఫ్రాంక్లిన్ టెంప్లెటన్ సంస్థ -- రౌండ్ టేబుల్ ఇండియా వారి సహకారంతో జనగాం జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) లోని అసంపూర్తి భవనాన్ని పూర్తిచేసి విద్యార్థినులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ భవనాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు సమాజ బాధ్యతతో ముందుకు వచ్చి విద్యాభివృద్ధికి తోడ్పడటం అభినందనీయమని తెలిపారు. ఈ భవనం ద్వారా విద్యార్థినులకు మెరుగైన మౌలిక వసతులు లభించాయని, వారు దీనిని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న గుణాత్మక విద్యా కార్యక్రమాలను వివరిస్తూ, విద్యార్థుల్లో నాణ్యమైన విద్యను పెంపొందించేందుకు దిక్సూచి, స్ఫూర్తి పథం వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలకు అనుసంధానంగా ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫార్మ్‌ల సహకారంతో గణితం, విజ్ఞానం, పోటీ పరీక్షలపై నాణ్యమైన బోధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రాంక్లిన్ టెంప్లేటన్ సంస్థ ప్రతినిధులు నాగ లక్ష్మి, సునీల్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థినులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వారి ప్రతిభను బట్టి భవిష్యత్తులో మరిన్ని వసతులు, సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అలాగే రౌండ్ టేబుల్ ఇండియా సంస్థ ప్రతినిధులు అఖిల్ , మాధవ రెడ్డి, కార్తిక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి తమ సంస్థ ఎల్లప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సత్యమూర్తి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రోత్సహంతో విద్యాశాఖ అనేక వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, మారుమూల ప్రాంతాల్లో కూడా కార్పొరేట్ సంస్థలు కనీస వసతులు కల్పించడంలో భాగస్వామ్యం కావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి సహాయ కార్యదర్శి మెరుగు రామరాజు, పాఠశాల ఉపాధ్యాయులు హిమ బిందు, శ్రీనివాస్ అలియా, షాగ రవి పాటు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థినులు, స్థానికులు పాల్గొన్నారు. ఈ భవనం పూర్తి కావడంతో పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపడి, బాలికల విద్యాభివృద్ధికి మరింత దోహదం చేస్తుందని అధికారులు, విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు.

# చైనా మాంజ వాడొద్దు ప్రాణం మీదికి తెచ్చుకోవద్దు

**మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి**




**మేడిపల్లి జనవరి 10 (ప్రజా జ్యోతి)ః** ఉమ్మడి మేడిపల్లి మండల ప్రజలకు రాబోవు సంక్రాంతి పండగ శు భాకాంక్షలు. ఎస్సై మాట్లాడుతూ పతంగి ఎగురవేసేటప్పుడు నిషేధిత చైనా మాంజా వాడి ప్రాణాలపైకి తెచ్చుకోకూడదని అన్నారు. మాంజా అమ్మిన వారిపై కొన్న వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. ఈ మాంజా వల్ల రోడ్లపై, కరెంట్ స్తంభాలపై, బ్రిడ్జిలపై, చిక్కుకోవడం వల్ల పక్షులు, వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. వాటిని విక్రయించిన విక్రయదారులకు కఠిన చర్యలు తప్పమన్నారు.

# పాలకుర్తి శ్రీ సోమేశ్వర స్వామి ఆలయంలో హైకోర్టు రిజిస్టర్ పూజలు

**పాలకుర్తి జనవరి 10 / ప్రజా జ్యోతి /** మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మనరసింహ స్వామి ఆలయంలో శనివారం హైకోర్టు రిజిస్టర్ డి.రవీంద్ర శర్మ,సురేఖ దంపతులు స్వామి వారికి ఆర్డిఓ గోపి రామ్ దంపతులు స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించ డం జరిగినది. అనంతరం హైకోర్టు రిజిస్టర్ దంపతులకు, ఆర్డిఓ గోపి రామ్ దంపతులకు అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ ఈవో భాగం లక్ష్మి ప్రసన్న, ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ,అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఎస్సై దూలం పవన్ కుమార్, ఆలయ సిబ్బంది ముంజ రాములు పాల్గొన్నారు.

# తెలంగాణ షెడ్యూల్డ్ కులాల ఆధ్యాయన కేంద్రంలో ఉచిత శిక్షణ దరఖాస్తులకు ఆహ్వానం

**వరంగల్ కలెక్టరేట్ జనవరి 10 (ప్రజా జ్యోతి):** ఉమ్మడి వరంగల్ జిల్లా లోని డిగ్రీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ, బి సి, మైనారిటీ మరియు దివ్యాంగుల నిరుద్యోగుల కు తెలంగాణ షెడ్యూల్డ్ కులాల ఆధ్యాయన కేంద్రం ద్వారా 5 మాసాల పాటు వివిధ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలతో పాటు, ఆర్. ఆర్. బి, బ్యాంకింగ్ మరియు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకొనుటకు 09.01.2026 నుంచి 30.01.2026 వరకు ష్ట్రజూ:ిొ/ంర్బ‌సఎఎఅతీఎశ్రీవ.ఎశీ.ఱఅ/ వెబ్ సైట్ నందు వార్షిక ఆదాయం 3 లక్షల వరకు ఉన్నటువంటి వారు ఆన్ లైన్ లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి అర్హులైన వారికి 08.02.2026 (ఆదివారం) న తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ క్యాస్ట్ స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారిచే హన్మకొండలో 11.00 గా.వీ నుండి 1.00 గ్రా.వీ వరకు పరీక్ష నిర్వహించబడుతుంది. ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు 20. 02. 2026 నుంచి 19. 07. 2026 వరకు ఆర్ టి సి కాలనీ వడ్డేపల్లి, హన్మకొండ నందు గల స్టడీ సర్కిల్ లో తరగతులు నిర్వహించబడుతాయి. శిక్షణ కాలమలో ఉచిత భోజన, వసతితో కూడిన అనుభవం కలిగిన అధ్యాపకులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఇంతకు ముందు ఏదేని ప్రభుత్వ సంక్షమ శాఖ ద్వారా శిక్షణ పొందిన వారు అనర్హులు. పూర్తి వివరములకు ష్ట్రజూ:ిొ/ంర్బ‌సఎఎఅతీఎశ్రీవ.ఎశీ.ఱఅ/ లో చూడగలరూ. ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలి అని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ హన్మకొండ జిల్లా అధికారి బి.నిర్మల షెడ్యూల్డ్ కులాల అధ్యయన కేంద్రం ఉమ్మడి వరంగల్ జిల్లా సంచాలకులు డా.కె.జగన్ మోహన్ తెలిపినారు.

# చిన్నరిని ఆశీర్వాదించిన అంబేద్కర్ యువజన సంఘము నాయకులు

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 10ః** గణపురం మండలం గాంధీనగర్ వాస్తవ్యులు బిఆరెస్ జిల్లా నాయకులు రత్నం రవి కూతురు మోరే శ్రమిక – సంతోష్ ల కుమారుడు ప్రద్యుమ్యాన్ మొదటి పుట్టినరోజు సందర్భంగా ఘనంగా నిర్వహించిన పుట్టినరోజు వేడుకలలో హాజరై ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది